ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 116 | ఆదివారం 25 జనవరి, 2026 | పేజీలు -10 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు




## స్వచ్ఛాంధ్ర...ప్రజల
# జీవన విధానం

- స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ పథకం మాత్రమే కాదు.. ప్రజల ఉద్యమం..
- 112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపే లక్ష్యం..
- రూ 573 కోట్లతో స్వచ్ఛాంధ్ర అభివృద్ధి పనులు..
- చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి దిశగా అడుగులు..
- సి.ఎం. చంద్రబాబునాయుడు..

**చిత్తూరు (తెలుగోడు), జనవరి 24 :**

స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, అది ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాల్సిన ప్రజల ఉద్యమం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది క్రితం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమంగా ప్రారంభించామని గుర్తు చేసిన సీఎం, ప్రతి నెల మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రతపై అవగాహన పెంచుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలన్న సంకల్పంతోనే ప్రతి నెల మొదటి తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం ద్వారా పెన్షన్ల పంపిణీ చేపడుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాయని సీఎం విశ్లేషించారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు స్వేచ్ఛ పెరిగిందని, అక్కచెల్లెళ్ల సంక్షేమం కోసం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.33 వేల కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. పరిశుభ్రత అంటే కేవలం చెత్త తొలగింపు కాదని, పీల్చే గాలి, తినే ఆహారం, తాగే నీరు ఇవన్నీ కాలుష్య రహితంగా ఉండాలన్నదే స్వచ్ఛాంధ్ర లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పట్టణాల్లో లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయి భూమి, భూగర్భజలాలు, వాయు కాలుష్యం పెరిగాయని విమర్శించారు. ఇప్పుడు ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు ప్రభుత్వం కార్యాచరణతో ముందుకు వెళ్తోందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కింద రూ.573 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, చెత్త నిర్వహణ కోసం 110 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటుకు రూ.510 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం ఈ-ఆటోలు, ట్రైసైకిళ్లు, పుష్‌కార్టులు అందించడంతో పాటు కంపోస్ట్ తయారీకి అవసరమైన డస్ట్‌బిన్‌లను పంపిణీ

మిగతా.. 2లో

# దావోస్ జీరో

## ఏపీ బ్రాండ్‌ను చేజేతులారా ఖూనీ చేసిన చంద్రబాబు



**అనంతపురము (తెలుగోడు), జనవరి 24 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన పూర్తిగా విఫలమైందని, రెడ్ బుక్ అరాచకాలతో ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను చేతులారా నాశనం చేశారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రెడ్‌బుక్ పాలన వల్లే ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రావడం లేదని ఆయన స్పష్టం చేశారు. రెడ్ బుక్ లో జనసేన నేతల పేర్లు కూడా ఉన్నాయని, కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆయన ఆరోపించారు.

వివరాలు 2లో



## లిక్కర్ స్కాంలో
# మరో బాంబ్

- రూ.100 కోట్ల లింక్ బయటపెట్టిన సాయిరెడ్డి..
- ఈడీ విచారణలో ఇరుక్కున్న మిథున్ రెడ్డి..
- లిక్కర్ స్కాంలో ఈడీకి దొరికిన కొత్త లింక్..

**అమరావతి (తెలుగోడు), జనవరి 24 :**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగినట్లు భావిస్తున్న భారీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ స్కాంలో కర్త, కర్మ, క్రియగా ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డేనని గతంలో సీఐడీ సిట్

2లో



## ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటుకు
# హామీ



- నగరిలో సిఎం చంద్రబాబు పర్యటన..
- స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది..
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తాం.. సిఎం
- కృష్ణాజలాలను తరలించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వినతి..

వివరాలు.. 2లో

## ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్‌లో
# అనిశ్చితి

బంగారం ధరలకు అదే కారణమంటున్న నిపుణులు



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 24 :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. దీంతో, వీటికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూ ధరలు చుక్కలనంటుతున్నాయి. అన్ని దేశాల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. భారత్‌లో (మిగతా 2లో)

## గణతంత్ర వేడుకల్లో
# ఒగ్గుడోలు

- పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి..
- ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 24 :**

దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా (మిగతా 2లో)

# డయాలసిస్ బాధితులకు ధైర్యం


- మారుమూల గ్రామాలకు రక్తశుద్ధి సేవలు..
- కొత్తగా 13 డయాలసిస్ కేంద్రాలకు శ్రీకారం..
- గిరిజన ప్రాంతాల్లోనే రెండు కేంద్రాలు..
- కొండకోనల్లో జీవన ఆశలు..
- ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద ఐదు కొత్త కేంద్రాలు..
- ప్రైవేటు ఆసుపత్రుల ఖర్చులకు బ్రేక్...
- పేద, మధ్యతరగతికి ఊరట..
- రూ.11.05 కోట్ల పెట్టుబడి, అత్యాధునిక యంత్రాలతో సేవలు..



**అమరావతి (తెలుగోడు), జనవరి 24 :**

కిడ్నీ సమస్య అంటే అది కేవలం ఒక ఆరోగ్య సమస్య మాత్రమే కాదు... ఆ కుటుంబానికి ఒక ఆర్థిక విపత్తు. డయాలసిస్ చేయించుకోవాలంటే వందల కిలోమీటర్ల ప్రయాణం, ప్రైవేటు ఆసుపత్రుల్లో వేల రూపాయల ఖర్చు భరించాల్సిన పరిస్థితి. మధ్యతరగతి, పేద వర్గాలకు ఇది ఇప్పటివరకు అందని ద్రాక్షలా ఉండేది. అయితే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు మారుమూల గ్రామాల్లోని కిడ్నీ బాధితులకు కొత్త ఆశల్ని చిగురింపజేస్తున్నాయి. రక్తశుద్ధి సేవలను రోగి ముంగిటకే తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ (మిగతా 2లో)

## కుంభమేళా తరహాలో.. 10 కోట్ల భక్తుల లక్ష్యంతో..
# గోదావరి పుష్కరాలు



- జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పుష్కర మహోత్సవం..
- ఆరు జిల్లాల్లో 373 పుష్కర ఘాట్లు ..
- 9,918 మీటర్ల పొడవున అభివృద్ధి టెంట్ సిటీలు, హోమ్ స్టేలు..
- భక్తులకు వసతి లోటు లేకుండా ప్రణాళిక..
- గామన్ బ్రిడ్జి వద్ద రెండు వీవీపీ ఘాట్లు నేరుగా స్నానానికి ఏర్పాట్లు..
- రవాణా, రహదారులు, ఘాట్ల అనుసంధానంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫోకస్..

**రాజమండ్రి (తెలుగోడు), జనవరి 24 :**

గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు కావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళా తరహాలోనే ఈసారి గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. జూన్ 26, 2027 నుంచి జూలై 7, 2027 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గోదావరి ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కర ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా 139 ఘాట్లను అభివృద్ధి చేసి మొత్తం 373 ఘాట్లను 9,918 మీటర్ల పొడవున విస్తరించనున్నారు. దాదాపు 10 కోట్ల మంది భక్తులు పుష్కర (మిగతా 2లో)



## 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ

## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్
# మేళా

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 24 :**

దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ (మిగతా 2లో)

# ప్రజల జీవన విధానం




(మొదటి పేజీ (తరువాయి)

పంపిణీ చేశామని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా 112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ 100 శాతం చెత్త సేకరణ సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే నాలుగు యూనిట్లు ఇప్పటికే పనిచేస్తుండగా, రాజమండ్రి, విజయవాడల్లో మరో రెండు యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ప్లాస్టిక్, ఈ-వేస్ట్ నియంత్రణ కోసం ఇప్పటికే 130 స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశామని, 2026 మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా 660 స్వచ్ఛ రథాలను ప్రవేశపెడతామని వెల్లడించారు. పాఠశాలల్లో విద్యార్థుల్లో పరిశుభ్రత అలవాట్లు పెంచేందుకు 'ముస్తాబు' అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారా ఆరోగ్యం మాత్రమే కాదు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని సీఎం తెలిపారు.ఇల్లు శుభ్రంగా ఉంచడమే కాకుండా, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రజల భాగస్వామ్యం లేకుండా స్వచ్ఛాంధ్ర సాధ్యం కాదని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# దావోస్ జీరో

(మొదటి పేజీ (తరువాయి)

దావోస్‌కు వెళ్లి ఉత్తి చేతులతో తిరిగి రావడమే చంద్రబాబు సాధన అని ఎద్దేవా చేశారు. "అప్పు చేసి పప్పుకూడు తిన్నట్లుగా చంద్రబాబు పరిస్థితి ఉంది. స్పెషల్ ఫ్లైట్లలో వెళ్లి రావడం తప్ప దావోస్‌లో ఆయన సాధించింది శూన్యం" అని మండిపడ్డారు. తాజాగా మీడియాతో మాట్లాడిన సాకే శైలజానాథ్ మాట్లాడుతూ... ట్రంప్‌తో ఫోటో దిగేందుకు చంద్రబాబు ప్రయత్నించారనే ప్రచారం ఉందని, డబ్బా కొట్టుకునేందుకు మరోసారి సిద్ధమవుతున్నారని విమర్శించారు. "అందరినీ ట్రంప్ భయపెడితే... చంద్రబాబుతో ఫోటో దిగేందుకు మాత్రం ట్రంప్ భయపడ్డాడట" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.రెడ్బుక్ ద్వారా ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పూర్తిగా ఖూనీ చేశారని, అందుకే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదన్నారు. రెడ్బుక్‌లో జనసేన నేతల పేర్లు కూడా ఉన్నాయని సంచలన ఆరోపణ చేశారు. కూటమి పాలనలో ప్రజాస్వామ్యం కాలరాయబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎల్లో మీడియా చంద్రబాబు, నారా లోకేష్ భజనలో మునిగిపోయిందని మండిపడ్డారు. దావోస్ నుంచి జీరోలుగా తిరిగి వచ్చామని చంద్రబాబు, లోకేష్ బహిరంగంగా అంగీకరించాలని డిమాండ్ చేశారు. "99 పైసలకు చంద్రబాబు, లోకేష్ తమ ఆస్తులు ప్రజలకు అప్పగించాలి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ వాతావరణం నెలకొల్పి పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో లైక్ లేదా కామెంట్ చేసినా ప్రభుత్వం సహించలేని స్థితికి చేరిందని విమర్శించారు. నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టాయని, చంద్రబాబుకు చెప్పుకునే బ్రాండ్ ఏదీ లేదని స్పష్టం చేశారు. కూటమి పాలనలో పోలీసు శాఖ పూర్తిగా నిర్వీర్యమైందని సాకే శైలజానాథ్ తీవ్ర విమర్శలు చేశారు.

# గణతంత్ర వేడుకల్లో ఒగ్గుడోలు



(మొదటి పేజీ (తరువాయి)

నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లిక్ డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 24 :**



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బడ్జెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బడ్జెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపైధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ - 2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు- 2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటుకు హామీ



**చిత్తూరు (తెలుగోడు), జనవరి 24 :**

నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు. ఆ తర్వాత స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000 ఎకరాలతో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాంధ్రను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వేస్ట్‌ను ఏడాదిన్నరలో పూర్తిగా తొలగించామని చంద్రబాబు తెలిపారు.

పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖపట్నం, గుంటూరులో ఇప్పటికే ప్లాంట్లు పనిచేస్తున్నా యన్నారు. రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులోనూ నూతన ఎ÷-లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన కంపోస్టును రైతులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

చెడు ఆలోచనలతో నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని సీఎం అన్నారు. రానున్న ఐదేళ్లలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా స్వచ్ఛాంధ్రను తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాది నుంచి ఉద్యమంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రను నడిపిస్తున్నామని చెప్పారు. మార్చి నాటికి 1.12 కోట్ల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌ను ఓడీఎఫ్ గా నిలబెట్టామని, ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్ దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌పై రాజీ లేదు

## కాంగ్రెస్‌తో విభేదాలపై ఎంపి శశిథరూర్

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 24 :**



పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు. అయితే ఈ విషయంలో తాను క్షమాపణ కోరనని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన కేంద్ర ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉండటం సొంత పార్టీ నుంచి విమర్శలకు దారితీసింది. కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశంలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానికి కట్టుబడి ఉన్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు తాను రాసిన ఆర్టికల్‌ను థరూర్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గాం గురించి తాను ఆర్టికల్ రాశానని, ఉగ్రదాడులకు తగిన సైనిక స్పందన ఉండాలని అందులో చెప్పానని, అభివృద్ధిపై దృష్టిసారించిన భారత్ దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రవాద శిబిరాలను టా÷-గ్గ÷ట్ చేయాలని అందులో పేర్కొన్నానని చెప్పారు. తాను ఏదైతో అభిప్రాయపడ్డానో అదేవిధంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. పార్టీ అధినాయకత్వంతో థరూర్‌కు విభేదాలున్నాయని, రాహుల్ గాంధీ ఇటీవల కొచ్చి వెళ్లినప్పుడు ఆయనకు ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్ర నాయకులు సైతం థరూర్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ పరిణామాలపై థరూర్ సైతం అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర నాయకులతో ఏఐసీసీ అధిష్ఠానం శుక్రవారంనాడు సమావేశమైంది. దీనికి కూడా శశిథరూర్ గైర్హాజరయ్యారు. పార్టీకి థరూర్ అవసరం ఇంకెంతమాత్రం లేదంటూ సందీప్ దీక్షిత్ సహా పలువురు పార్టీ నేతలు దీనిపై వ్యాఖ్యానించారు. శశిథరూర్ గైర్హాజరు వెనుక పార్టీతో విభేదాలే కారణమని ఊహాగానాలు సైతం వెలువడ్డాయి. దీనిపై తాజాగా శశిథరూర్ స్పందించారు. పార్టీ అంతర్గతం వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ డిక్లరేషన్ చేసేందుకు తాను ఇక్కడికి రాలేదని, ఇది లిటరరీ ఫెస్టివల్ అని అన్నారు. పార్టీ నాయకత్వంతోనే ఈ విషయం ప్రస్తావించగలనని, బహిరంగ వేదికలమీద కాదని చెప్పారు. సమవేశంలో పాల్గొనే విషయంలో తన అసక్తతను తెలియజేస్తూ పార్టీకి ముందస్తు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

# ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లు

## పేదల సొంతింటి కలకు ప్రభుత్వం డెడ్‌లైన్



**అమరావతి (తెలుగోడు), జనవరి 24 :**

ఏపీలో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం చేపడుతున్న ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలను రానున్న ఉగాది నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విజయవాడలోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అమలు తీరుపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలను పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నాటికి లక్ష్యం చేరుకునేలా రోజువారీ టార్గెట్లను నిర్దేశించుకుని పనులు ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించి, ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. హౌసింగ్ బోర్డు ద్వారా ఇప్పటికే పూర్తయిన ఇళ్లలో తక్షణమే లబ్ధిదారులు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు. అలాగే పూర్తయిన కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వెంటనే ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ ప్రక్రియలో పంచాయతీరాజ్, పురపాలక, పబ్లిక్ హెల్త్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణాల బాధ్యత తీసుకున్న అధికారులు, నిర్మాణాలు పూర్తయ్యి లబ్ధిదారులు ఇళ్లలోకి ప్రవేశించే వరకూ పూర్తి బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు.ఉగాది నాటికి ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్న ప్రభుత్వ టార్గెట్‌తో, ఈసారి పేదల ఇంటి కల తప్పకుండా నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయి.

# లిక్కర్ స్కాంలో మరో బాంబ్

(మొదటి పేజీ (తరువాయి)

విచారణలో వెల్లడించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, తాజాగా ఈడీ విచారణలో మరో సంచలన విషయాన్ని బయటపెట్టారు.లిక్కర్ స్కాంలో తన పాత్రకు సంబంధించిన కీలక లావాదేవీ వెనుక వైసీపీ సిట్టింగ్ ఎంపీ, పార్టీ అధినేత వైఎస్ జగన్?కు అత్యంత సన్నిహితుడైన మిథున్ రెడ్డి సలహా ఉందని విజయసాయిరెడ్డి ఈడీ అధికారుల ముందు వెల్లడించినట్లు సమాచారం. మిథున్ రెడ్డి సూచన మేరకే తాను తన అల్లుడి సంస్థ అరబిందో ఫార్మా నుంచి ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి రూ.100 కోట్లను అందజేశానని విజయసాయిరెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.వాస్తవానికి ఈ అంశం ఇప్పటివరకు సీఐడీ దర్యాప్తులో వెలుగులోకి రాకపోవడం గమనార్హం. అయితే ఈడీ విచారణలో ఈ కీలక లింక్ బయటపడటంతో లిక్కర్ స్కాంలో వైసీపీ అగ్రనేతల పాత్రపై మరింత అనుమానాలు బలపడుతున్నాయి.విజయసాయిరెడ్డి విచారణ పూర్తైన మరుసటి రోజే ఈడీ ముందు హాజరైన మిథున్ రెడ్డిని అధికారులు ఇదే అంశంపై తీవ్రంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రాజ్ కెసిరెడ్డికి రూ.100 కోట్లు అందజేయాలన్న సూచన ఎందుకు ఇచ్చారని, ఆ మొత్తం అప్పుగా ఇచ్చిందా? లేక మద్యం వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టిందా? అన్న ప్రశ్నలతో ఈడీ అధికారులు ఆయనను నిలదీశారని సమాచారం.ఈ ప్రశ్నలకు మిథున్ రెడ్డి వద్ద స్పష్టమైన సమాధానం లేకపోయినట్లు తెలుస్తోంది. వ్యాపార లావాదేవీల్లో భాగంగానే ఈ మొత్తం చెల్లింపులు జరిగాయని ఆయన వివరణ ఇచ్చినప్పటికీ, ఈడీ అధికారులు ఆ సమాధానంతో పూర్తిగా సంతృప్తి చెందలేదన్న ప్రచారం సాగుతోంది. ఈడీ తదుపరి విచారణలో ఈ రూ.100 కోట్ల లావాదేవీ కీలకంగా మారితే, మిథున్ రెడ్డికి న్యాయపరమైన ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లిక్కర్ స్కాంలో కొత్తగా బయటపడుతున్న ఈ వివరాలు ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారుతున్నాయి.

# గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ (తరువాయి)

స్నానానికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.గత పుష్కరాల అనుభవాల నేపథ్యంలో ఈసారి నగర శివారులో, కాతేరును ఆనుకొని గామన్ ఇండియా బ్రిడ్జి వద్ద రెండు వీఐపీ ఘాట్లను నిర్మించనున్నారు. ఒక్కో ఘాట్ ను 250 మీటర్లకు పైగా నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పుష్కరాలకు వచ్చే ప్రముఖులు రాజమహేంద్రవరం నగరంలోకి ప్రవేశించకుండానే నేరుగా గామన్ బ్రిడ్జి మీదుగా ఘాట్లకు చేరుకునేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు.భక్తుల సౌకర్యార్థం పలు ఘాట్లను పరస్పరం అనుసంధానం చేయనున్నారు. సరస్వతీ--గౌతమీ అనుసంధానంతో పాటు టీటీడీ, మార్కండేయ, శ్రద్ధానంద, పద్మావతీ ఘాట్లను కలుపుతూ ఏర్పాట్లు చేస్తున్నారు. ధవళేశ్వరం దాటి బండ్ రోడ్డును సుమారు రూ.37 కోట్ల వ్యయంతో విస్తరించనున్నారు. సుబ్బయమ్మ, ఆల్కట్ గార్డెన్స్ ఘాట్ల విస్తరణకు కూడా ఇప్పటికే ఆమోదం లభించింది.వసతి సమస్యలు తలెత్తకుండా కుంభమేళా తరహాలో టెంట్ సిటీలు, హోమ్ స్టేలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భారీ సంఖ్యలో భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుష్కరాలను నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్తోంది.

# డయాలసిస్ బాధితులకు ధైర్యం

(మొదటి పేజీ (తరువాయి)

యాదవ్ ప్రకటించిన వివరాల ప్రకారం... రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ ఆసుపత్రుల్లో కొత్తగా 13 డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రకటించిన కేంద్రాలకు అదనంగా మరో ఐదు కేంద్రాలను మంజూరు చేయడం గమనార్హం.ఇందులో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం... రెండు డయాలసిస్ కేంద్రాలను గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం. దీని ద్వారా కొండకోనల్లో నివసించే నిరుపేదలకు జీవనాధారం లభించనుంది. ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులు, క్షేత్రస్థాయి అవసరాలను పరిగణలోకి తీసుకొని ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. తిరుపతి జిల్లా రైల్వేకోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు,కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఏర్పాటు కానున్నాయి.ఇవే కాకుండా భీమవరం, పీలేరు, వెంకటగిరి, అద్దంకి, సున్నిపెంట, జమ్మలమడుగు ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఎస్.కోట, సీతంపేటలో ఇప్పటికే కేంద్రాలు సిద్ధమై బాధితులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ప్రతి డయాలసిస్ కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతికతతో రూపుదిద్దుతున్నారు. ఒక్కో కేంద్రానికి సుమారు రూ.85 లక్షల వ్యయంతో యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 13 కేంద్రాలకు కలిపి దాదాపు రూ.11.05 కోట్లు వెచ్చిస్తున్నారు.ప్రతి కేంద్రంలో 5 డయాలసిస్ మెషీన్లు, రోజుకు మూడు షిఫ్టుల్లో సేవలు అందిస్తారు. దీంతో ఒక్కో కేంద్రం ద్వారా నెలకు సుమారు 375 డయాలసిస్ సెషన్లు నిర్వహించే వీలుంటుంది.డయాలసిస్ బాధితుల జీవితాల్లో ఇది కేవలం ఒక వైద్యసేవ మాత్రమే కాదు... ప్రభుత్వం ఇచ్చిన నమ్మకం, జీవన భరోసాగా మారుతోంది..

# మార్కెట్‌లో అనిశ్చితి

(మొదటి పేజీ (తరువాయి)

గురువారం తగ్గినట్టే తగ్గిన ధరలు శుక్రవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2800 మేర, కిలో వెండి రూ.20 వేల మేర పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,720గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,46,410 వద్ద కొనసాగు తోంది. విజయవాడ, వైజాగ్‌లల్లో కూడా ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం అత్యల్పంగా రూ.1,54,320 వద్ద ట్రేడవుతోంది. నగరంలో వెండి ధరలు కూడా శుక్రవారం అమాంతం పెరిగాయి. ప్రస్తుతం కిలో వెండి రూ.3.60 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు తారస్థాయికి చేరుకున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం స్పాట్ ధర 4,989 డాలర్లు చేరింది. ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ మరోమారు విమర్శలు గుప్పించడంతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో, ప్రభుత్వ బాండ్స్, కరెన్సీలను కాదనుకుంటున్న ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఫలితంగా ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పారిశ్రామికంగా ఉపయోగించే వెండి ధరల్లో పెరుగుదల బంగారాన్ని మించిపోతోంది. గత 12 నెలల్లో సిల్వర్ ధరలు 200 శాతం మేర పెరగ్గా బంగారం ధరలు 80 శాతం మేర పెరిగాయి.

# 18వ రోజ్‌గార్ మేళా

(మొదటి పేజీ (తరువాయి)



పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.



బెళుగుప్ప కేజీబీవీ విద్యార్థులతో మాట్లాడుతున్న తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున

# చదువుతోనే మనిషికి ఉన్నత స్థానం

**తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి..**
**తహసిల్దార్ అనిల్ కుమార్.. టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున...**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 24 :**
చదువుతోనే మనిషికి ఉన్నత స్థానం లభిస్తుందని మండల తహసిల్దార్ అనిల్ కుమార్,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున విద్యార్థినులకు సూచించారు. శనివారం బెళుగుప్ప కేజీబీవీలో విద్యార్థునులతో వారు ప్రతేకంగా మాట్లాడుతూ జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం పరీక్షల సమయం దగ్గర పడిందని కేజీబీవీ లో చదివే ఇంటర్, 10వ తరగతి విద్యార్థినులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. జిల్లాస్థాయి ఉత్తీర్ణత లో బెళుగుప్ప కేజీబీవీ పాఠశాలను మొదటి స్థానంలో నిలపాలన్నారు. ముఖ్యంగా బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. మీకు పేరు కంటే చదువుతో లభించే ఉద్యోగ స్థానమే మనిషికి విలువను పెంచుతుందన్నారు. ప్రభుత్వము అన్ని వసతులతో కూడిన కేజీబీవీలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా బాలికలకు మంచి విద్యను అందిస్తుందన్నారు. కావున మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇది పరీక్షా సమయం కావున విద్యార్థినిలు ఇంటి ధ్యాస వదులుకొని, చదువుపై ప్రత్యేక దృష్టిని సారిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని వారు తెలిపారు. ముఖ్యంగా కేజీబీవీలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున తెలియజేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, ఎస? నాగరత్నబాయి, ఉపాధ్యాయునుల బృందం పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీ శివ బాలయోగి మహారాజ్ 91వ జయంతి మహోత్సవం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 24 :**
శారదానగర్‌లోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం లో శివ బాలయోగి మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాఘ మాసం స్కంధ షష్టిని పురస్కరించుకొని ఉదయం 5.00 గంటల నుంచి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్లకు భక్తుల స్వహస్తములతో పంచామృత అభిషేకం, పుష్పార్చన సుగంధద్రవములతో జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5 నుండి సుప్రభాత సేవ 8 నుండి పూజ్య శ్రీ స్వామిజీ వారికి సామూహిక పంచామృత అభిషేకము, వివిధ రకాల పుష్పములతో పుష్పార్చన, సుగంధ ద్రవ్యములతో జలాభిషేకము(భక్తుల స్వహస్తములతో) స్వామి వారి వెండి పాదుకలు మేళ తాళాలతో ఊరేగింపు, పల్లకి సేవ మరియు ఊంజల సేవ నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 నిఎఎలకు మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం (అన్న ప్రసాదం). ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ వైస్ ప్రెసిడెంట్ దేవరాజు కార్యదర్శి మల్లికార్జున , ట్రెజరర్ ప్రసాద్ లక్ష్మీనారాయణ ,విశ్వనాథం శెట్టి చెన్నకేశవులు జుటూరు గోపాలకృష్ణ , జూటూరు మహేష్ బాబు, భాను పాల్గొన్నారు.



అలంకరణలో శ్రీ శివ బాలయోగి మహారాజ్

# అంగన్వాడీ కార్యకర్త యశోద మృతి

**పామిడి (తెలుగోడు), జనవరి 24 :**
పామిడి 5వ సెంటర్ అంగన్వాడి కార్యకర్త యశోద (55) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సూపర్వైజర్ రామలక్ష్మమ్మ శనివారం పట్టణానికి చెందిన అంగన్వాడి కార్యకర్తలతో కలిసి యశోద మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంకితభావంతో విధులను నిర్వర్తిస్తున్న యశోద అందించిన సేవలు మరువలేనివి అంటూ గత కొంతకాలంగా అనారోగ్యంతో సతమతమవుతున్న ఆమె విధినిర్వాహణలో మృతి చెందటం బాధాకరం అన్నారు. అనంతరం మృతురాలి అంత్యక్రియలకు రూ.15 వేలు అందజేశారు. కాగా గత 32 ఏళ్ళుగా అంగన్వాడి కార్యకర్తగా విధులు నిర్వహించిన యశోదకు భర్త కుమార్తె ఉన్నారు.



యశోద
(ఫైల్ ఫోటో)



మృతురాలి భర్తకు రూ.15 వేలు అందజేస్తున్న దృశ్యం

# న్యాయవాద రక్షణ చట్టం త్వరగా అమలు చేయాలి

**కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ వాల్‌కు వినతి..**
**బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పివి ప్రతాప్ రెడ్డి ..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 24 :**
దేశంలో న్యాయవాద రక్షణ చట్టం త్వరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌ని భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పివి ప్రతాప్ రెడ్డి కోరారు. విజయవాడలోని నోవోటెల్ హోటల్ లో శనివారం కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌ని బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పివి ప్రతాప్ రెడ్డి శాలువా తో సత్కరించి, పుష్ప గుచ్ఛం సమర్పించారు. ఈసందర్భంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ వాల్ దృష్టికి న్యాయవాదుల సమస్యలను తీసుకెళ్ళారు. న్యాయవాదులకు మెడికల్ హెల్త్ విషయం పరిశీలన చేయాలని, డి.ఆర్.టి ట్రిబ్యునల్ రాయలసీమ లోను, డి.ఆర్.టి అప్పిలెట్ ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్.జి.టి బెంచ్‌ను, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్ అప్పిలెట్ ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. హై కోర్ట్ బెంచ్ కర్నూల్‌లో త్వరితగతిన ఏర్పాటుఅయ్యేలా చూడాలని కోరారు. వీటితో పాటు
న్యాయవాదులకు ఇళ్ళ స్థలాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సానుకూలంగా స్పందించి, వీటిపై సంభందిత మంత్రి వర్గాలతో చర్చిస్తామని హామీ ఇచ్చి, లీగల్ సెల్ ప్రతినిధులను ఢిల్లీకి రావాలని ఆహ్వానించారని లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పివి ప్రతాప్ రెడ్డి తెలిపారు.

**నేడు న్యాయవాద మిత్రుల ఆత్మీయ కలయిక..**
ఈనెల 25న ఉదయం 10 గంటలకు విజయవాడ ఐలాపురం హోటల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి న్యాయవాద మిత్రుల ఆత్మీయ కలయికను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పివి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. న్యాయవాదులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.





కేంద్రమంత్రికి న్యాయవాదుల సమస్యలు తెలుపుతున్న ప్రతాప్ రెడ్డి

# స్వచ్ఛతను పెంపొందించటమే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం

**పామిడిలో ర్యాలీ..**
**సంపూర్ణ పరిశుద్ధ్యంపై అవగాహన ..**
**ఎంపిడిఓ తేజోష్ణ ..**

**పామిడి (తెలుగోడు), జనవరి 24 :**
సంపూర్ణ స్వచ్ఛ గ్రామాలను ప్రోత్సహించి స్వచ్ఛతను పెంపొందించటమే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యమని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీలను చేపట్టి సంపూర్ణ పరిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈమేరకు పామిడి మేజర్ పంచాయతీలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతిపౌరుడి బాద్యత అని తెలిపారు. బహిరంగ మలమూత్ర విసర్జన అనేక అనర్దాలకు దారితీస్తుందని, ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకుంటూ సంతోషంగా జీవించాలని సూచించారు. బాల బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్ రెడ్డి, జనసేనపార్టీ అద్యక్షులు ధనుంజయ, మేజర్ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఖాజామొయినుద్దీన్, సిబ్బంది శ్రీనివాసులు, రమణ, విజయ్, గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



అంబేద్కర్ సర్కిల్‌లో సంపూర్ణ పరిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**వాహనాల రికార్డులు పక్కాగా ఉంచుకోవాలి..**
**వాహన యజమానులు, డ్రైవర్లకు అవగాహన..**
**రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 24 :**
వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన బెళుగుప్ప పోలీస్ స్టేషన్ వద్ద వాహన యజమానులు, డ్రైవర్లకు రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి రోడ్డు భద్రత నియమాలు,నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వము జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు -2026 లో భాగంగా జనవరి 1 నుండి 31 వ తేదీ వరకు వాహనాల యజమానులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ ఇతర రికార్డులతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కచ్చితంగా ఉండాలన్నారు. కండిషన్లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్ ఫోన్ చూడడం, నిద్రలేని వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆటో యజమానులు, డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నారని దాని నుంచి ఏదైనా అనుకోని రోడ్డు ప్రమాదం సంభవిస్తే తీరని నష్టం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఎంవీఐ విశ్వనాథరెడ్డి వాహనాల యజమానులు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.



బెళుగుప్ప పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల యజమానులకు అవగాహన కల్పిస్తున్న రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి



బెళుగుప్ప పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల యజమానులకు అవగాహన కల్పిస్తున్న రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి



వెలుగు కార్యాలయంలో సిఆర్పిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# వెలుగు కార్యాలయంలో సిఆర్పిలకు శిక్షణ

**ఏపీఎం చంద్రశేఖర్..**

**యాడికి (తెలుగోడు), జనవరి 24 :**
యాడికి మండల కేంద్రం లోని వెంగమ నాయుడు కాలనీ లో ఉన్న వెలుగు కార్యాలయం నందు శనివారం వెలుగు ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న సిఆర్పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఇందుకు ప్రత్యేకంగా శిక్షకులు హాజరయ్యారు. ఈనారే మన లెక్కలు మన డబ్బులు అనే అంశం మీద ఈ శిక్షణ కార్యక్రమం ఇచ్చినట్లు , సంఘంలోనే ప్రతి సభ్యురాలు తమ యొక్క జమా ఖర్చులు లావాదేవీలకు సంబంధించి వివిధ పద్ధతులు తామే స్మార్ట్ ఫోన్లలో నమోదు చేసుకుని చూడవచ్చు వినవచ్చు అని శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలతో పాటు వీటి గురించి శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఈ ఈనారేలు 112 మందికి గాను 110 మంది సీఆర్పీలు 52 మందిలో 49 మంది హాజరై ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.



శిక్షణకు హాజరైన సిఆర్పిలు

# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఎమ్మార్పీఎస్ నాయకులు.**

**యాడికి (తెలుగోడు), జనవరి 24 :**
గణతంత్ర దినోత్సవానికికు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అలాంటి మహనీయున్నీ ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత గురించి ఎంఆర్పిఎస్ నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది జనవరి 26 వ తేదీ జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా నిర్వహిస్తున్నారనీ , నేటి రోజులలో స్వేచ్ఛ స్వాతంత్రలతో రాజ్యాంగం కల్పించిన హక్కులతో మనమందరం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులే కారణమని , అటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటము తో గణతంత్ర దినోత్సవం జరుపుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో తప్పకుండా బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం తో ఈ వేడుకలు అధికారులు నిర్వహిస్తారని తాము ఆశిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ అధికారి ఉద్యోగి, విజ్ఞతతో ఆలోచించి ఆయన చిత్రపటముతో ఈ వేడుకలు నిర్వహిస్తారని, అలా చేయని పక్షంలో వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంఆర్పిఎస్ నాయకులు బాలు తదితరులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు.రాజు, శివ శ్రీకాంత్.రాముడు, మస్తాన్. పుల్లయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు బాలు

# నవోదయ కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 24 :**
అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర థీమ్‌తో ఇంటి వద్ద కంపోస్టింగ్ (సస్టైనబుల్ సానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్) పై నిర్వహించిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో మనిషి చరిత్రను తిరిగి రాసేదే ఓటుహక్కు

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి..**
**జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ**
**తహసిల్దార్ అనిల్ కుమార్,**
**టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 24 :**
ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని,మనిషి చరిత్రను తిరిగి రాసేదే ఓటు హక్కు మాత్రమే నని మండల తహసిల్దార్ అనిల్ కుమార్ విద్యార్థినిలకు తెలియజేశారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన బెళుగుప్ప కేజీబీవీ లో విద్యార్థులకు ఓటర్ల దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, ఎస? నాగరత్నబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, సామాన్య పౌరుడు కూడా ఉన్నత స్థాయికి ఓటు హక్కు చేర్చుతుందన్నారు. ముఖ్యంగా మనిషి యొక్క చరిత్రను ఒక్క ఓటు హక్కుతో తిరిగి రాసేయచ్చు అన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే, మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఒక్క ఓటు హక్కుతోనే సాధ్యమన్నారు.టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో విలువైనదని, టీ అమ్ముకునే వ్యక్తి నేడు దేశాన్ని పరిపాలిస్తున్నారని గుర్తు చేశారు. స్వచ్ఛమైన పాలన కోసం మంచి నాయకున్ని ఓటు హక్కుతో ఎన్నుకోవచ్చునన్నారు. ఎన్నికల్లో మీ తల్లిదండ్రులను కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోనే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అధికారులు, నాయకులు, ఉపాధ్యాయునిల బృందం, విద్యార్థినులతో కలసి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరత్నబాయి, ఉపాధ్యాయునిల బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు..



ఓటు హక్కుపై విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్. మాట్లాడుతున్న టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున



కేజీబీవీ విద్యార్థినులతో కలసి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, నాగరత్నబాయి ఉపాధ్యాయునుల బృందం



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది, ప్రజలు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ

### ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి అనురాధ..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 24 :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జీరో గ్యాప్ శానిటేషన్, పరిసరాలు పరిశుభ్రత, పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ మల మూత్ర విసర్జన, చేయరాదని, టీ కా డ్రైవ్ వీటిపై ఆయుర్వేదిక్ వైద్యాధికారి అనురాధ, వైద్య సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబరీష్ వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జెండా వందనం గ్రామసభ విజయవంతం చేయండి

### పంచాయతీ కార్యదర్శి యోగానంద..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 24 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమరాపురం గ్రామ సచివాలయంలో సోమవారం ఉదయం 8 గంటలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ నిర్వహణలో జండా వందనం, గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి యోగానంద పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పిటిసి మెంబర్, ప్రజలు, సచివాలయ సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అందరి చూపు ఆయన వైపే..

### పొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తుమ్మల రెడ్డి ..

**తనకల్లు (తెలుగోడు), జనవరి 24 :** తనకల్లు మండలంలోని చిన్ను రామన్నగారి పల్లి పంచాయతీ తురకవాండ్ల పల్లి గ్రామానికి చెందిన తుమ్మల రెడ్డి దాదాపుగా ఒక కిలోమీటర్ మేర రోడ్డు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తన సొంత నిధులతో తొలగించి శభాష్ అనిపించుకున్నారు. కొద్ది రోజులుగా గ్రామానికి ఆటో వెళ్ళాలి అన్న ఎంతో కష్టంగా ఉండేదని ఎవరూ పట్టించుకోకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా అల్లుకున్న ముళ్లపొదలను సొంత ఖర్చుతో తొలగించి గ్రామంలో అందరిచూపు తన వైపే మళ్లించుకున్నారు. అయితే గ్రామానికి ఏదైనా సమస్య వస్తే ఉన్నంతలో సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తుమ్మలరెడ్డి తెలిపారు.



కంపచెట్లు తొలగిస్తున్న తుమ్మల రెడ్డి

## మడకశిర కుంచిటిగ సంఘానికి రూ. లక్ష విరాళం

### కొత్తపాళ్యం శీనప్ప ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 24 :** మడకశిర కుంచిటిగ సంఘానికి తనవంతు విరాళంగా రోళ్ల మండలం కొత్తపాళ్యం గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప కుమారుడు శీనప్ప రూ. 1,00,001 ప్రకటించారు. ప్రస్తుత కార్యవర్గం జనవరి 2026 జనవరి తో ముగుస్తుందని నూతన కార్యవర్గం ఏర్పడిన తరువాత కొత్తగా ఏర్పడిన కుంచిటిగ సంఘం కమిటీ ప్రతినిధులకు 100001 రూపాయలను అందజేస్థానన్నారు.



సమాజంలోని పేద విద్యార్థుల కోసం, ప్రజల సౌకర్యం కోసం భవనాన్ని నిర్మిస్తున్న కుంచిటిగ సంఘానికి అండగా ఉండాలని కోరారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

**రొళ్ల (తెలుగోడు), జనవరి 24 :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్రీయ పండిత పరిషత్ క్యాలెండర్ ను ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి వేణు గౌడ్ రవీంద్రమూర్తి ఉపాధ్యాయులు చంద్రశేఖర్, యంజారప్ప, మహాదేవప్ప, తస్నిమా, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు




క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

# పేదల పెన్నిధి పరిటాల రవన్నకి ఘన నివాళులు

### పరిటాల రవి 21వ వర్ధంతి .. బత్తలపల్లిలో సేవా కార్యక్రమాలు..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 24 :** కష్టాల్లో తోడుండే మాజీ మంత్రి పరిటాల రవన్న పేదవారి ఆపద్బాంధవుడుగా నేటికీ జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. పరిటాల రవి 21వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం బత్తలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా నాలుగు రోడ్ల కూడలికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన పరిటాల రవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ



ఆర్డిటి ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తున్న టిడిపి నేతలు



పరిటాల రవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

సందర్భంగా పరిటాల రవి అమర్ రహే, పరిటాల శ్రీరామ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పరిటాల రవి సేవానిరతిని స్మరిస్తూ బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు, పేదలకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పరిటాల రవీంద్ర తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణతో పాటు గోనుగుంట్ల ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, నల్లబోయినపల్లి చిదంబరరెడ్డి, ఎం. చెర్లోపల్లి చౌదరి, బత్తల మనోజ్, పల్లపోతుల శ్రీరాములు, ఉప్పర్లపల్లి చిదంబరెడ్డి, దేరంగుల ప్రతాప్, సాకే వీర, ముళ్లగూరు గోపాల్, తరిగోపుల చౌదరి, చిట్రా నాగభూషణ, ఉమ్మల చంద్రశేఖర్, వడ్డే రాజు, బీదాల నారాయణస్వామి, శ్రీశైలం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలు పంపిణీ

**రొళ్ల (తెలుగోడు), జనవరి 24 :** ండకశిరలో చరిత్ర సృష్టించే సువర్ణ అధ్యయానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటి పట్టాలు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని



ఇంటి పట్టాలు అందుకొన్న లబ్ధిదారులు



లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పురస్కరించుకొని శుక్రవారం మడకశిరలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ మహోత్సవాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం గొట్టుగురికి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైనా ఇంటి పట్టాలను పంచాయతీ నాయకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్ ,బూత్ ఇంచార్జ్ వెంకటేష్,డీలర్ మంజునాథ, గంగాధర్,కృష్ణప్ప, కెంపన్న, రియాజ్,హనుమంతి, సిద్దప్ప, తిప్పేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలు పాటించాలి

### బైక్‌పై ఒకరు ముద్దు.. ఇద్దరు హద్దు.. ముగ్గురు వద్దు... ఎంవిఐ వరప్రసాద్..

**తనకల్లు (తెలుగోడు), జనవరి 24 :** తనకల్లు మండల కేంద్రంలోని శ్రీ గోవిందు నరసింహారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రహదారి భద్రతా మహోత్సవాలను కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వాహన యజమానులు డ్రైవర్లు రహదారి భద్రత సూచనలు తప్పక పాటించాలన్నారు. నినాదాలతో కూడిన సూచనలు పాటించి ప్రమాదాలు నివారించాలన్నారు. మనం నడుపుతున్న వాహనం కండిషనును పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయలన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ఒకరు ముద్దు, ఇద్దరు హద్దు, ముగ్గురు వద్దు అనే నిర్ణయాన్ని తప్పక పాటించాలన్నారు. త్రిపుల్ రైడ్ ప్రమాదకరమన్నారు. కారు డ్రైవ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనానికి సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు ఇన్సూరెన్స్ వాహన దృఢత్వం చేసుకుని నడపాలని, మద్యం సేవించి సెల్ ఫోన్ చూస్తూ వాహనం నడపరాదన్నారు. రహదారి ప్రమాదాల నివారణలో పిల్లలు ముఖ్య భూమిక వహించాలని, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం గురించి తెలిపారు.



ఎంవిఐ వరప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రహదారి భద్రతపై పలువురు విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విజేతలకు ఎం వి ఐ వరప్రసాద్ బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రభాకర్‌తో పాటు అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు వెంకటరమణారెడ్డి, బయ్యారెడ్డి, శ్రీనివాసులు, సబితమ్మ, విజయలక్ష్మి, అరుణ, మన్సూర్, శ్రీచైతన్య స్కూల్ కరెస్పాండెంట్ తలమర్ల పవన్ కుమార్‌తో పాటు వాహనదారులు పాల్గొన్నారు.



విద్యార్థినులను ఉద్యేశించి మాట్లాడుతున్నఎంవిఐ వరప్రసాద్

# ఘనంగా మాజీమంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి

### వెంకటాపురం తరలిన టిడిపి నాయకులు కార్యకర్తలు..

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 24 :** మాజీ మంత్రి, దివంగత నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి కార్యక్రమాన్ని ముదిగుబ్బలో శనివారం మండల క్లస్టర్ ఇంచార్జి తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి జై ఎన్టీఆర్, జై పరిటాల రవీంద్ర అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిటాల రవీంద్రకు తమ గౌరవాన్ని తెలియజేశారు.

ఈ సందర్భంగా మండల క్లస్టర్ ఇంచార్జి తుమ్మల మనోహర్ మాట్లాడుతూ



తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో వెంకటాపురం తరలివెళ్లిన టిడిపి నాయకులు కార్యకర్తలు




ఎన్టీఆర్ సర్కిల్లో పరిటాల రవీంద్రకు నివాళులర్పిస్తున్న దృశ్యం

“పరిటాల రవీంద్ర ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు. ఆయన రాజకీయ జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, యువతకు అవకాశాలు కల్పించడంలో ఆయనది కీలక పాత్ర. భయంలేని నాయకుడిగా, నిస్వార్థ ప్రజాప్రతినిధిగా పరిటాల రవీంద్ర ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు” అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పరిటాల రవీంద్ర పార్టీ బలోపేతానికి, ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం మండలంలోని 25 పంచాయతీల పరిధిలోని గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు తుమ్మల మనోహర్ వెంట వెంకటాపురం వెళ్లి పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులర్పించారు. అక్కడ రవీంద్ర కు పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. మండల నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పరిటాల రవీంద్రకు ఘనంగా నివాళులర్పించారు.



కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య

## కందుల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 24 :** కందుల కొనుగోలు ప్రక్రియలో రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య ఆదేశించారు. శనివారం బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే కందులలో తేమ శాతం 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, రైతన్నలకు, నిర్వాహకులకు సూచించారు. రైతులు తమ పంటను కేంద్రాలకు తీసుకురావడానికి రెండు నుంచి మూడు రోజుల ముందుగానే రైతు సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్, తూకం, చెల్లింపుల ప్రక్రియల్లో జాప్యం లేకుండా రైతన్నలకు పూర్తిస్థాయిలో సహకరించాలని కొనుగోలు ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు, ఏజెన్సీ నిర్వాహకులు, రైతన్నలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న దళిత నాయకులు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి

## ఎమ్మెల్యేను విమర్శించే అర్హత వైకాపా నాయకులకు లేదు

### మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 24 :** మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న వ శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యులు సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్ రాజుని విమర్శంచే అర్హత వైఎస్ఆర్‌సీపి నాయకులకు లేదని దళిత నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి 20 నెలల కాలంలోనే 200 లకు పైగా బోర్ బావులు తవ్వించారని తెలిపారు. గత ఐదేళ్ల వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్కడ చూసినా నీటి సమస్య ఉండేదని కుటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చేశారన్నారు. వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుటమి ప్రభుత్వం ఎమ్మెల్యే చేస్తున్నా అభివృద్ధి పనులను బేరిజు వేసుకొని మాట్లాడాలని హితువు పలికారు. ఐదేళ్ల కాలంలో మడకశిర నియోజకవర్గంలో ఒక ఇల్లు కూడా నిర్మించలేకపోయారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయంలో పదివేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత ఎంఎస్ రాజుకే దక్కుతుందన్నారు. ఏడాది కాలంలో 20 కోట్లకు పైగా గ్రామాల్లో సిసి రోడ్లు వేశారని అవన్నీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనపడటం లేదా అని విమర్శించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నారన్నారు. మడకశిర లో 3,000 మందికి కుట్టు పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అమరాపురం వరకు హంద్రినీవా కాలువ ద్వారా నీరందించే కార్యక్రమం చురుకుగా జరుగుతుందని ఫిబ్రవరి మాసంలో చంద్రబాబు చేతుల మీదుగా జల హారతి కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇన్ని జరుగుతున్న వైకాపా నాయకులకు అవేమీ కనబడనట్లు వ్యవహరిస్తూ ఎమ్మెల్యే పై విమర్శించడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో హులికుంట పంచాయతీ అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం షాపులపై బిఐఎస్ అధికారుల దాడులు

**విజయవాడ, జనవరి 24 :** విజయవాడలోని బంగారం షాపులపై బిఐఎస్ అధికారులు దాడులు చేశారు. హాల్ మార్కింగ్ లేకుండా అమ్మకాలు చేస్తున్న షాపులపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. నకిలీ హాల్ మార్కింగ్‌తో బంగారు ఆభరణాలు అమ్ముతున్నట్లు గుర్తించారు. జైహింద్ కాంప్లెక్స్‌ జ్యువెలరీ షాపుల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ మేరకు భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. పలు షాపులపై కేసులు నమోదు చేశారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని రేవతి

**అమరాపురం (తెలుగోడు), జనవరి 24 :** రాష్ట్ర రాజధాని అమరావతిలో సోమవారం జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవానికి అమరాపురం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని రేవతి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అపర్ణ పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా మడకశిర నియోజకవర్గం నుంచి గణతంత్ర దినోత్సవ వేడుకలకు విద్యార్థిని గొల్ల రేవతి ఎంపిక కావడంతో అమరాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.





గణతంత్ర దినోత్సవానికి ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థిని గొల్ల రేవతి



కోసిగిలో పాఠశాల బంద్ చేయించిన జెఏసి నాయకులు

## ఆదోని జిల్లా సాధన కోసం కోసిగిలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

**కోసిగి(తెలుగోడు)జనవరి 24:**
ఆదోనిని జిల్లా చేయాలని ఐదు నియోజకవర్గాలలో చేపట్టిన బంద్‌లో భాగంగా ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ఆధ్వర్యంలో శనివారం కోసిగిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ✓ కోసిగి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్ఐ రాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఎం.రాజు, మంజునాథ్, ఎస్.ఈరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనకబడిన ప్రాంతాలైన ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ప్రాంతాలను కలిపి ఆదోని జిల్లాకు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఆదోనిలో సుమారుగా 70 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారన్నారు. 1953 సంవత్సరం నుంచే ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ గత ఆరేళ్లుగా ఈ డిమాండ్ మరింత బలపడి ప్రస్తుతం సెంటిమెంట్‌గా మారి జేపీసీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమైందన్నారు. ఈ పోరాటాలు మరింత ఉధృతంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని, ఆ పరిస్థితి రాకముందే రాష్ట్ర పాలన అధికారులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని హెచ్చరించారు. పశ్చిమ ప్రాంత ప్రజల జీవితాలను మార్చే పరిస్థితిని ప్రభుత్వం నీరు గారిచ్చిందని తెలిపారు.ఆదోని జిల్లా భాగస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీలు,కులమత సంఘాలు,వ్యాపార పారిశ్రామిక సంఘాలు,కార్మిక వ్యవసాయ సంఘాలు,ఉద్యోగ విద్యార్థి యువజన సంఘాలు,ఆటో లారీ టాక్సీ సంఘాలు ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకొని జిల్లా సాధన కోసం పోరాట నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోకపోవడం సిగ్గు, చరమని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లా సెంటిమెంటును అర్థం చేసుకొని నెరవేర్చాలని అన్నారు.లేని పక్షంలో ఐదు నియోజకవర్గాల ప్రజలందరూ ఏకమై రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.ఈ క్రమంలో పలు విద్యా సంఘ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెఏసి నాయకులు

## పులికనుమ ప్రాజెక్టు నుంచి ఎల్లెల్సీకి త్వరలో సాగునీరు విడుదల

**రైతులను ఆదుకుంటాం .. డీసీ ఛైర్మన్ నరవ రమాకాంతరెడ్డి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 24 :**

పులికనుమ ప్రాజెక్టు ద్వారా ఎల్లెల్సీ కాలువకు మూడు నుంచి నాలుగు రోజుల్లో సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకుంటామని డిస్ట్రిబ్యూటరీ చైర్మన్, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి శనివారం తెలిపారు. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న రబీ పంటను కాపాడుకోవాలంటే సాగునీరు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. అధికారులతో చర్చించి రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని మూడు, నాలుగు రోజుల్లో పులికనుమ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో ఈ నెల 28వ తేదీన సాగునీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రైతుల పట్ల గల నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను, సాగునీటి సంఘాలను, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలోనే పులికనుమ ప్రాజెక్టు నుంచి ఎల్లెల్సీకి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకుంటామని నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే శక్తివంతమైన ఆయుధం

**తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 24 :**
ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా నిలబెట్టే ప్రధాన ఆయుధం ఓటేనని పెద్దకడబూరు తహసీల్దార్ గీతా ప్రియదర్శిని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దకడబూరు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ ఆవరణం వరకు జెడ్పీ పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీ స్థానిక ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేలా సాగింది. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, భారతదేశ పౌరులమయిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంపై అపారమైన విశ్వాసంతో వ్యవహరించాలని, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిదేనని తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షాత, ప్రశాంత ఎన్నికల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి పౌరుడు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా



మాట్లాడుతున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని

ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని కార్యక్రమంలో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో నారాయణ రెడ్డి, జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







ఓటు ప్రాధాన్యత తెలుపుతూ నినాదాలు చేస్తున్న దృశ్యం. ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.. రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన .. సీఐ మంజునాథ్.. ఎస్ఐ రమేష్ రెడ్డి ..**

**కోసిగి(తెలుగోడు)జనవరి 24:**
రోడ్డు భద్రత, సైబర్ నేరాల,లోన్ యాప్ మోసాలు, కాల్స్, మహిళలకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇది ప్రతిఒక్కరి బాధ్యత అనిచ ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగవని కోసిగి సీఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని దొడ్డి గ్రామస్తులతో పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై విస్తృతంగా నిర్వహించిన రోడ్డు భద్రత,సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సుకు హాజరైన సీఐ మంజునాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇటీ వల కాలంలో చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇస్తూ సంతోష పడుతున్నారని,అనుకోకుండా వారు రోడ్డు ప్రమాదాలకు గురై ఒకానొక



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ మంజునాథ్ ఎస్ఐ రమేష్ రెడ్డి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ మంజునాథ్ , ఎస్ఐ రమేష్ రెడ్డి

సందర్భంలో ప్రాణాలు కోల్పోవడంతో పాటు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు.18 ఏళ్ల లోపు వారికి వాహనాలు ఇవ్వవద్దన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడంతో అనేక ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్న సంఘటనలు ఉన్నాయన్నారు.ద్విచక్రవాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగితే ప్రాణాలు కాపావడుకోవచ్చన్నారు. మద్యం సేవించి మితి మీరిన వేగంతో నడపడం ప్రమాదకరమన్నారు. ప్రమాదాల నివారణకు పోలీసు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చాలా మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని,జాతీయ రహదారిపై ఇటీవలే చాలా మంది మృతి చెందడం బాధాకరమన్నారు. మైనర్లకు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు.రోడ్డు భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు.పోలీసులు, రవాణా శాఖతోపాటు రోడ్డు భద్రతపై వాహనదారులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించడం శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బల్ల నరసప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

## టీడీపీ నేత బల్ల నరసప్ప అనారోగ్యంతో మృతి

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 24 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బల్ల నరసప్ప శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు బల్ల నరసప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బల్ల నరసప్ప మృతి ఎస్సీ కాలనీలో టీడీపీకి తీరని లోటు అని అన్నారు.



లలమాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి

## బాలికల హక్కుల పరిరక్షణ అందరి సామాజిక బాధ్యత

**ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి**

పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 24 :
బాలికల హక్కులను పరిరక్షించడం అందరి సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి హితవు పలికారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ బాలికలకు జీవించే హక్కు కల్పించాలని స్పష్టం చేశారు. బాలికలకు బాలురుతో సమానంగా అన్ని అవకాశాలను కల్పించాలని కోరారు. ముఖ్యంగా బాలికలకు బాల్య వివాహాలు చేసి వారి జీవితాలను అంధకారం చేయొద్దని హితవు పలికారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బసమ్మ, ఏఎన?ం రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు సుశీలమ్మ, శ్యామల, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఆదోని జిల్లా సాధించేంత వరకు ఉద్యమం ఆగదు

**జేపీసీ పిలుపునకు వైఎస్సార్సీపీ సంపూర్ణ మద్దతు.. మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి..**

పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 24 :
రెండో ముంబాయిగా పేరు గాంచిన ఆదోనిని జిల్లా చేయడానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు, పరిపాలనా సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని, ప్రజల ఆకాంక్ష మేరకు ఆదోని జిల్లా సాధించే వరకు ఉద్యమం నిర్విరామంగా కొనసాగుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు. ఆదోని జిల్లా సాధనకై ఆదోని జిల్లా జేఏసీ పిలుపు మేరకు శనివారం ఐదు నియోజకవర్గాల్లో నిర్వహించిన బంద్?కు వైఎస్సార్సీపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మంత్రాలయం పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాఘవేంద్ర కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలతో ఉద్యమాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఆదోని జిల్లా కావడం అత్యవసరమని అన్నారు. ఐదు నియోజకవర్గాల ప్రజలు ఏకగ్రీవంగా ఆదోనిని జిల్లా చేయాలని కోరుకుంటుంటే, ఎమ్మిగనూరును జిల్లా చేయాలనే డిమాండ్ చేయడం




ఆదోని జిల్లా కోసం ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి తగదని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఆదోనికి చారిత్రక ప్రాధాన్యతతోపాటు విద్య, వైద్యం, రవాణా, వాణిజ్య రంగాల్లో విశేషమైన అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా ఏర్పాటు వల్ల పశ్చిమ ప్రాంత ప్రజలకు మెరుగైన పరిపాలన, వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే ఆదోని జిల్లా సాధన ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఆదోని జిల్లా జేఏసీ నాయకులను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ చేయించి, జిల్లా అవసరాన్ని, ప్రజల డిమాండ్?ను సమగ్రంగా వివరించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఆదోని జిల్లా సాధించే వరకు పోరాటం ఆగదని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, పెద్దకడబూరు మండల వైసీపీ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, వైసీపీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప, ఆయా మండలాల, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

# శవాలు ఎక్కడ పూడ్చాలి.. మీరైనా చెప్పండి సారూ...

**శ్మశాన భూమి కబ్జాయత్నం..**

**కోసిగి(తెలుగోడు)జనవరి 24:**
శ్మశాన వాటిక కబ్జా చేసుకుని ఈ స్థలం తమది అంటూ దౌర్జన్యం చేస్తున్నారని సిద్ధప్పపాలెం దళిత కాలనీవాసులు చంద్రప్ప,పెద్ద ఈరన్న,ఉరుకుందప్ప, ఎలకన్న,కొల్లే నాగరాజు, గుటాల్ చిన్నన్న ఆవేదన వ్యక్తం చేశారు. కోసిగి శివారులోని సజ్జలగుడ్డం రోడ్డులో ఒకే ఒక్క శ్మశాన వాటిక ఉందని పూర్వం నుండి ఇక్కడే శవాలు పూడ్చుకుంటున్నామని కానీ కోసిగికి చెందిన ముకుంద నరసరెడ్డి,ఈరన్న,దొడ్డిదేవన్న గారి నర్సారెడ్డి ఈ స్థలం తమదేనని శవాలు పూడ్చోదండని చెప్తున్నారని తెలిపారు. శ్మశాన వాటికలో గురుసు మట్టి తోలించి చదునుగా చేసి ప్లాట్లకు అమ్ముకుంటున్నారని అన్నారు. పూర్వం కౌశికాపురం అనే కోసిగి పుట్టినప్పటి నుండి తాత ముత్తాతల ద్వారా మేమంతా ఇక్కడే అంత్యక్రియలు చేసుకుంటుంటే ఇప్పుడు చేసుకోవద్దని వారిస్తున్నారని. మాకు న్యాయం చేయండి సారు అంటూ ఆర్ఐ శ్రీరాములు, ఎస్ఐ రమేష్ రెడ్డి వద్ద తమ తమ గోడును వినిపించారు. పరిష్కారం చేయాలని డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తమ వర్గం వారు చనిపోతే ఎక్కడ పూడ్చాలి అంటూ విన్నవించారు. యధావిధిగా శవాలు పూడ్చే విధంగా తగు న్యాయం చేయాలని అధికారులను కోరారు.



కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించిన ఆర్ఐ శ్రీరాములు

అనంతరం కాలనీ వాసులతో మాట్లాడిన ఎస్ఐ రమేష్ రెడ్డి, ఆర్ఐ రాములు రెండు మూడు రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు పెద్దలు తెలిపారు.
కాలనీ పెద్దలు మల్లప్ప,కోడి ఉరుకుందప్ప,చిన్న నరసయ్య, చిదానంద,అడ్వకేట్ నాగరాజు, తోటి నరసింహులు, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు సామెల్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, కాలనీ మహిళలు,పెద్దలు పాల్గొన్నారు..





వాల్మీకి సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దళిత కాలనీవాసులు





మంత్రాలయంలో ఆదోని జిల్లా కోసం మానవహారంగా ఏర్పడిన దృశ్యం. మంత్రాలయంలో ధర్నాకు తరలి వెళ్లిన పెద్దకడబూరు నేతలు

# రెండు బైక్‌లు దగ్ధం

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 24 :**
మండల పరిధిలోని బడుగు వారిపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి రెండు బైకులు మంటల్లో కాలిపోయాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బడుగువారి పల్లె దళిత కాలనీలో నివాసముంటున్న ప్రతాపుడు ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసిన రెండు బైకులు 24వ తేదీ రాత్రి ఒంటిగంట సమయంలో పెద్ద శబ్దంతో కాలిపోయియి. శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు బయటకు వచ్చి చూడగా రెండు బైకులు మంటల్లో కాలిపోతున్నాయని తెలిపారు. ఇదే విషయాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశామని బాధితుడు తెలిపారు. , గుర్తుతెలియను వ్యక్తులు నిప్పంటించారా, లేక ప్రమాదవశాత్తు కాలిపోయాయా అన్న కోణంలో కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు చేయాలని పోలీసులను కోరినటెంల రాంప్రతాప్ తెలిపారు. ఉదయం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.


తగులబడిన బైక్‌లు

# గాయపడిన వ్యక్తి మృతి

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 24 :**
ద్విచక్ర వాహనం అదపుతప్పడంతో గాయపడిన వ్యక్తి ఆసుపత్రితో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఇది. ఈనెల 14న యాడికి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి (30) తన మేనమామ సుబ్రహ్మణ్యం గ్రామమైన చిన్నదిద్యాల కు సంక్రాంతి పండుగ కోసం వచ్చి వెళ్తుండగా తాడిపత్రి కడప జాతీయ రహదారిలో ఉన్న చింతకుంట గ్రామ సమీపంలో వాహనం అధువు తప్పి బోల్తాపడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ చికిత్స చేస్తున్న సమయంలో వైద్య అధికారుల సమాచారం మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆయన చికిత్స చెందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

# రక్త పరీక్ష కేంద్రం ప్రారంభం

**విజయవాడ, జనవరి 24 :**
తూర్పు నియోజక?వర్గం చుట్టుగుంట విశాలాంధ్ర రోడ్డు, శాతావాహన కాలేజీ ప్రక్కన నూతనంగా నెలకొల్పిన శ్రీ వెంకటేశ్వర రక్త పరీక్ష కేంద్రం ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరై, ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాల స్వామితో కలిసి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువ?త కార్యదర్శి కటిక వెంకట కోటేశ్వరరావు నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర ల్యాబ్ రోజురోజుకీ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఐదు ల్యాబ్?లను విజయవంతంగా నిర్వహిస్తూ, అతి తక్కువ ఖర్చుతో రక్త పరీక్షలు నిర్వ?హిస్తుండటం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. కటిక వెంకట కోటేశ్వరరావు తనకు ఎంతో సన్నిహిత మిత్రుడని పేర్కొన్న ఎంపీ, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్?లు స్థాపించాల?ని కోరుతూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ ప్రెసిడెంట్ రమణ, 25వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గోపాలరావు 25వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు లక్ష్మీ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, కంతమనేని రవీంద్ర, పడాల గంగాధర్ పాల్గొన్నారు.



# బహిరంగ మలవిసర్జన అసాంఘిక నేరం

## ఎంపీడీవో రాధాకృష్ణ వేణి.. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు..

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 24 :**
బహిరంగ మలవిసర్జన అసాంఘిక నేరమని ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నర్సింహులు పేర్కొన్నారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం మండల అభివృద్ధి అధికారి రాధా కృష్ణ వేణి,సర్పంచ్ బోనం సరళ అధ్యక్షతన కార్యదర్శి లక్ష్మి నరసింహులు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సమావేశం. ముందుగా మేజర్ గ్రామపంచాయతీ నందు జీరో శానిటేషన్ ఆంధ్ర అనే నినాదంతో సెక్రటరీ నరసింహులు గ్రామ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో బహిరంగ మలవిసర్జన చేయరాదని వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణమునకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తారని అన్నారు. అలాగే విద్యాసంస్థలలో అబ్బాయిలు, అమ్మాయిలకు, వేర్వేరు సౌకర్యాలు కలిగిన టాయిలెట్ల వినియోగం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం,అపర్ణ, ఏపీవో.గంగయ్య, కరిమున్నిసా, వెలుగు సిసి రామాంజనేయ రెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందామని ప్రమాణం చేస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

# దువ్వూరులో అధ్వానంగా జియో నెట్‌వర్క్!

## వినియోగదారుల తీవ్ర ఇబ్బందులు..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 24 :**
దువ్వూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో జియో నెట్‌వర్క్ సేవలు అత్యంత అధ్వానంగా తయారయ్యాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా సిగ్నల్ వ్యవస్థ సరిగా లేక కాల్ డ్రాప్స్, ఇంటర్నెట్ స్లో అవ్వడం వంటి సమస్యలతో సతమతమవుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. దువ్వూరు మండలంలో జియో వాడే వారి సంఖ్య విపరీతంగా పెరిగినప్పటికీ, దానికి అనుగుణంగా సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచడంలో యాజమాన్యం విఫలమైందని స్థానికులు విమర్శిస్తున్నారు. నెట్‌వర్క్ సమస్యలపై స్థానిక జియో సిబ్బందిని సంప్రదిస్తే వారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, కస్టమర్లకు కనీస గౌరవం ఇవ్వకుండా సమాధానాలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నెట్‌వర్క్ మెరుగుపడే వరకు ఎవరూ కొత్తగా జియో కనెక్షన్లు తీసుకోవద్దని, ఇతర నెట్‌వర్క్‌ల నుండి జియోలోకి మారవద్దని బాధితులు సూచిస్తున్నారు. ఉన్న కస్టమర్లకే సరైన సేవలు అందించలేని సంస్థ, కొత్తవారిని చేర్చుకోవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. జియో నెట్‌వర్క్‌కు సంబంధించిన ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దువ్వూరు మండలంలో అదనపు టవర్లను ఏర్పాటు చేయాలని, మొండిగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.



# ఉప్పలూరు పంచాయతీకి ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటో మంజూరు

## ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ..

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 24 :**
మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామ పంచాయతీకి ప్రభుత్వం సత్యాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎలక్ట్రికల్ శానిటైజేషన్ ఆటో మంజూరు అయింది. ఈ ఆటోను శనివారం ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కడప జిల్లాలో దాదాపు స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా 7 ఈ ఆటోలు మంజూరు కాగా అందులో ఉప్పులూరు గ్రామ పంచాయతీకి రావడము ఇక్కడ ప్రజల అదృష్టమని అన్నారు.దాదాపు 3బి40 లక్షల విలువగల ఈ ఆటోను ప్రభుత్వం స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా ఇవ్వడం చాలా సంతోషంగానే ఉందని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటికి చెత్త తీసుకోవడానికి ఈ ఆటో వస్తుందని గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉప్పులూరు గ్రామ పంచాయతీని చెత్తారహిత గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లా గంగయ్య, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శి నూర్ అహ్మద్, గ్రామ సచివాలయ సిబ్బంది స్థానిక బిజెపి నాయకుడు గోపాలకృష్ణ ,గ్రామ ప్రజలు హాజరైనారు


ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోకు పూజలు చేస్తున్న ఎంపీడీవో రాధాకృష్ణ వేణి



ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటో


గొర్రెలకు టీకాలు వేస్తున్న టిడిపి నాయకులు పశు వైద్యాధికారులు

# పెద్ద భాకారాపురంలో పశు ఆరోగ్య శిబిరం

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 24 :**
పశుసంవర్ధక శాఖ , రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దువ్వూరు మండలంలోని జిల్లెల్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెద్ద భాకారాపురంలో శనివారం ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న టిడిపి నాయకులు మౌలాలి. కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో పశువులకు రకరకాల వ్యాధులపై పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిబిరంలో భాగంగా మొత్తం 11 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, 42 దూడలకు మరియు 362 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. వీటితో పాటు మరో 53 పశువులకు సాధారణ వ్యాధులకు సంబంధించి వైద్య సేవలు అందించారు. ?ఈ కార్యక్రమంలో వి.ఎల్.ఓ భగీరథి, వి.ఏ లక్ష్మి కాంత్, వి.హెచ్.ఏలు అరిఫ్, మహిత, సుప్రజ, హరి జీవ మిత్ర, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం సపోర్టర్ అమీర్ మరియు గ్రామ పాడి రైతులు, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ నూర్ బాషా విభాగం మైదుకూరు నియోజకవర్గం

# అధ్యక్షుడిగా దుర్గం శివ నాగేంద్ర

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 24 :**



మైదుకూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూర్ బాషా దూదేకుల విభాగం అధ్యక్షుడిగా దువ్వూరు మండలం యం. యర్రబల్లె గ్రామానికి చెందిన దుర్గం శివ నాగేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిలకు శివ నాగేంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శివ నాగేంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని నూర్ బాషా దూదేకుల సామాజిక వర్గాన్ని ఏకం చేస్తూ, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. శివ నాగేంద్ర నియామకం పట్ల మండలంలోని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


యూరియా పంపిణీ చేస్తున్న కూటమి నేతలు

# సంఘాలు ఏర్పాటుతోనే రైతుల అభివృద్ధి

## ఏఎంసి చైర్మన్ జీఎం రాజు ..

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 24 :**
సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో కుప్పం నియోజకవర్గంలో రైతులు సంఘాలుగా ఏర్పాటుతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఏఎంసీ చైర్మన్ జీఎం రాజు, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బందార్లపల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా కొరత ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో అనేక సరికొత్త సంక్షేమాలు డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీ ద్వారా ఎరువులు, వ్యవసాయ పనిముట్లు తదితర వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, నేతలు ముని రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పవన్ కుమార్, లక్ష్మీనారాయణ రెడ్డి, బాలరాజు,మంజునాథ్, భాస్కర్, గిరి, ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 24 :**
గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజాలాపురం ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి పూజిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని గూలిపల్లి గ్రామంలో అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా విష జ్వరాలను ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొని జగిత్యాల అందించుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణతో వ్యాధులన్నీ దూరమవుతాయన్నారు. అనంతరం ప్రజలకు ప్రథమ చికిత్సలు అందించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, ప్రమీల ఆశా వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో కొండచిలువల కలకలం

**పుంగనూరు (తెలుగోడు), జనవరి 24 :**
అన్నమయ్య జిల్లా పుంగనూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో రెండు భారీ కొండచిలువలు కలకలం రేపాయి. సుమారు 13 అడుగుల పొడవు ఉన్న ఈ కొండచిలువలను పశువులను మేపేందుకు వెళ్లిన గ్రామస్థులు గుర్తించారు. వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ శోభనాద్రి నేతృత్వంలోని రెస్క్యూ బృందం అక్కడికి చేరుకుని మూడు గంటల పాటు శ్రమించి చాకచక్యంగా రెండు కొండచిలువలను పట్టుకుంది.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## బాపులదొడ్డిలో పోలీసుల అవగాహన సదస్సు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 24 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో గ్రామస్థులకు సైబర్ నేరాలపై కోసిగి సీఐ మంజునాథ్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను వారి నుంచి తెలుసుకున్నారు. గ్రామంలో రహదారుల భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, ప్రమాదాల నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ వినియోగించాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారి తీస్తుందని హెచ్చరించారు. అనంతరం సైబర్ నేరాలు మరియు సైబర్ భద్రత అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇటీవల పెరుగుతున్న లోన్ యాప్ మోసాలు, ఐవీఆర?స్ కాల్స్, లింక్?ల ద్వారా జరిగే ఆన్?లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్?కు వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని, అనుమానాస్పద లింక్?లను ఓపెన్ చేయవద్దని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై కూడా సీఐ మంజునాథ్ మాట్లాడారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే పోలీస్ స్టేషన్?ను సంప్రదించాలని, అవసరమైతే జాతీయ సైబర్ నేరాల హెల్ప్?లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తేనే నేరాలను నివారించవచ్చని అన్నారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సిరెడ్డి, మహదేవ, అయ్యప్ప, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న సీఐ మంజునాథ్


గ్రామంలోని సమస్యలను తెలుసుకుంటున్న సీఐ మంజునాథ్.


రోడ్డు భద్రత నియమాలను వివరిస్తున్న సీఐ మంజునాథ్



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# బాధితులకు పదివేల ఆర్థిక సహాయం

**కాకర్ల ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..**

**ఉదయగిరి/ సీతారాంపురం (తెలుగోడు), జనవరి 24:**
సీతారామపురం మండలం లోని నెమళ్లదిన్నె పంచాయతీ పరిధిలో సోంపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి పవిత్ర భర్త ఆరు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించారు. ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో, ఆ కుటుంబం తీవ్ర మానసిక వేదనతో పాటు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్న విషయమును స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాన్ని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10,000 అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని సంక్షేమ పథకాలు సమగ్రంగా అందేలా తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, భవిష్యత్తులో కూడా ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



వేమిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు

# విపిఆర్ దంపతులను కలిసిన మేకపాటి దంపతులు

**ఉదయగిరి (తెలుగోడు), జనవరి 24:**
నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను శనివారం నాడు నెల్లూరులో వారి స్వగృహంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన మేకపాటి శాంతి కుమారి కి విపిఆర్ దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.



వేమిరెడ్డి దంపతులతో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు

# నిరుపయోగ వస్తువులతో నిత్యావసరాలు

## పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన చీపుర్లు పట్టి వీధులు చిమ్మిన వేమిరెడ్డి దంపతులు..

**ఇందుకూరుపేట (తెలుగోడు), జనవరి 24:**
పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నిరుపయోగమైన వ్యర్థాల ద్వారా నిత్యావసర సరుకులను అందించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ - కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట మండలం సోమరాజు పల్లి గ్రామంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆమె స్వచ్ఛరథం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కలిగేలా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చీపుర్లు బట్టి వీధులు చిమ్మారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూరు పేట,కోవూరు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. చెత్తను ఆదాయ వనరుగా మార్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఇళ్లలో పనికిరాని బయట పారేసే ప్లాస్టిక్ కవర్లు, అట్టపెట్టెలు, వాటర్ బాటిల్స్ వల్ల పరిసరాలు కలుషితం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై వీటిని చెత్తగా భావించి బయట పారవేయకుండా స్వచ్ఛ రథం సిబ్బందికి అందజేసి ఇంటికి అవసరమైన నిత్యావసర సరుకులు తీసుకోవాలని సూచించారు.వారానికి రెండుసార్లు ఈ వాహనం గ్రామానికి వస్తుందని గ్రామస్తులకు తెలిపారు. ఇళ్లలోని ప్లాస్టిక్, పేపర్, అట్టలు వంటి నిరుపయోగ వస్తువులను వాహనానికి అందించి కావాల్సిన సరుకులను పొందవచ్చన్నారు.ప్రజల భాగస్వామ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, సామాన్యుడి ఇంటి



చీపురు పట్టి చిమ్ముతున్న వేమిరెడ్డి దంపతులు

అవసరాలను తీర్చేలా ఈ పథకాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని, తమ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, ఎం ఎస్ ఎం ఈడైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి చంద్రబాబు రెడ్డితదితరులు పాల్గొన్నారు.



పెద్దపప్పూరు మండలం అశ్వత్థం నారాయణ స్వామి తిరుణాల సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీసు బృందం

# అశ్వర్థ నారాయణ స్వామి తిరునాళ్లలో పటిష్ట బందోబస్తు

**సిసికెమెరాలు, డ్రోన్ల నీడలో భక్తుల భద్రత**

**యాడికి, (తెలుగోడు), జనవరి 24:**
పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు గ్రామంలో వెలసిన అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు విరివిగా సాంకేతికతను పోలీసులు వినియోగించనున్నారు. పవిత్ర మాఘ మాసం పురస్కరించుకుని మొదటి ఆదివారం రోజున జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశముండటంతో తగు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల తాకిడికి అనుగుణంగానే తగు చర్యలు తీసుకోవడంతో పాటు డ్రోన్లు, సిసికెమేరాలు వినియోగిస్తున్నారు. మరోవైపు భక్తులకు అసౌకర్యం కల్గకుండా బ్యారికేడ్లతో కల్గిన క్యూలైన్లు నిర్వహించనున్నారు.

# నూరు శాతం మరుగుదొడ్ల లక్ష్యంగా పనిచేయండి

## ప్రకటనలకు పరిమితం కాకుండా ఆచరణలోనికి తీసుకురండి.. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి/వింజమూరు (తెలుగోడు), జనవరి 24:**
వింజమూరు మండలంలో నూరు శాతం మరుగుదొడ్ల ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దిశా నిర్దేశం చేశారు. శనివారం నాడు వింజమూరు పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద కేంద్రంలో స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ వింజమూరు పంచాయతీ గ్రీన్ పంచాయతీగా ఏర్పాటు కావాలన్నారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని తెలిపారు. అవసరమైతే డ్రైనేజీ కాలువల్లో చెత్త వేసే వారిపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారిపై అపరాధ రుసుము కూడా విధించాలన్నారు. పారిశుద్ధ్యం కోసం ప్రజల్లో అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రతి కార్యక్రమాన్ని ఆచరణలోనికి తీసుకువచ్చి చేసిన కార్యక్రమాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా నాయకులు అధికారులు కిందిస్థాయి సిబ్బంది వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అనంతరం ఈ నారి శిక్షణ తరగతులకు హాజరై ఈ నారి వ్యవస్థ ద్వారా ఈ నారిమణులు ఉపాధి పొందడమే కాకుండా, మీ ద్వారా ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం స్వర్ణ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు స్వర్ణ రథం మండలంలోని ప్రతి గ్రామానికి వస్తుందని, పనికిరాని వస్తువులను ప్లాస్టిక్ ను భద్రపరిచి, స్వర్ణ రథం వచ్చినప్పుడు వారికి అందజేసి వాటి విలువ ప్రకారం వస్తువులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా వింజమూరు మండలం లో స్వర్ణ రథాన్ని ప్రారంభించాను అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ వని పెంట హైమావతి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు యాదవ్,



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఈవో పి ఆర్ డి కొప్పర్తి రామారావు, ఏపిఎం, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, సిఆర్పిలు, పంచాయతీ సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణ రథాన్ని ప్రారంభిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్





బాధ్యతలు స్వీకరించిన సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ వసంత రాయులు

# పశువైద్యశాల సహాయ సంచాలకులుగా డాక్టర్ ఆర్ వసంత రాయులు బాధ్యతల స్వీకరణ

**ఇందుకూరుపేట (తెలుగోడు), జనవరి 24:**
ఇందుకూరుపేట ప్రాంతీయ పశువైద్యశాలలో నూతన సహాయ సంచాలకులుగా డాక్టర్ ఆర్. వసంతరాయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ వసంతరాయులు గతంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘంలో పశువైద్యుడిగా విధులు నిర్వహించారు. తన సేవా పరమయమైన కృషి, నిబద్ధతను గుర్తించి, ఇటీవల పదోన్నతి లభించి,సహాయ సంచాలకులుగా ఇందుకూరుపేట ప్రాంతీయ పశు వైద్యశాల నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఇందుకూరుపేట మరియు తోటపల్లి గూడూరు మండలాలకు చెందిన పశువైద్యులు, సిబ్బంది, అలాగే స్థానిక రైతులు డాక్టర్ వసంతరాయులుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతరాయులు మాట్లాడుతూ"పశుసంవర్ధక శాఖ ప్రభుత్వ పథకాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తాను" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గం శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.




సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ వసంత రాయులును సన్మానిస్తున్న దృశ్యం

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.. పేద మహిళలకు చీరలు పంపిణీ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి/సీతారాంపురం (తెలుగోడు), జనవరి 24:**
తండ్రికి తగ్గ తనయుడు యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు అని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కొనియాడారు. సీతారామపురం నాలుగు రోడ్ల కూడలిలోని హనుమాన్ జంక్షన్‌లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల శీను ఆధ్వర్యంలో యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విచ్చేసి 43 కిలోల భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ తండ్రికి తోడుగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన శైలిలో అందర్నీ కలుపుకొని ముందుకు పోతున్న యువ నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. తండ్రి చనిపోయాడని తెలిసి ముఖ్యమంత్రి పీఠం కోసం పాకులాడిన జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ప్రజలు చూశారని, తండ్రి జైల్లో ఉన్నప్పుడు అహర్నిశలు ప్రజల్లో ఉంటూ తండ్రి కన్నీళ్లు తుడిచిన నాయకుడైన లోకేష్ బాబును రాష్ట్ర ప్రజలు చూశారని తెలిపారు. తండ్రి వారసత్వ నియోజకవర్గం తీసుకోకుండా ఓడిన చోటే గెలవాలని మంగళగిరిలో ఎమ్మెల్యేగా పోటీ చేసి 90 వేల పై చిలుకు ఓట్లతో గెలిచిన గొప్ప నాయకుడు లోకేష్ అని తెలిపారు. విదేశాల్లో స్థిరపడ్డ మాలాంటి యువ పారిశ్రామికవేత్తలను రాజకీయాల్లోకి ప్రోత్సహించి, మమ్మల్ని ముందుండి నడిపించిన వ్యక్తి నారా లోకేష్ అని తెలిపారు. రాష్ట్రంలోని యువత అన్నా అని పిలిస్తే అన్నివేళలా లోకేష్ వారి భుజం తట్టి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా అనేక కొత్త సంస్కరణలు తీసుకొస్తూ మాలాంటి నాయకులందరికీ ఒక పెద్దన్నగా ఉంటున్నటువంటి విద్య, ఐ.టీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరపడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.నారా లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత విద్యా శాఖలో రాజకీయ ప్రమేయం ఉండకూడదని ఒక మంచి ఆలోచన చేసి విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ ఒక కొత్త ఒరవడిని తీసుకురావడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి 16,000 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు.తండ్రి బాటలో పయనిస్తూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక పెద్దన్నగా లోకేష్



అన్న ఉన్నారని తెలిపారు.మా నాయకుడు లోకేష్ బాబు కి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



భారీ కేక్ కట్ చేస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ . ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం






యాడికిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి. సీఈఓ శివశంకర్ డిపిఓ నాగరాజు నాయుడు. సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ నాగరాజు నాయుడు, సీఈవో శివశంకర్

# స్వర్ణాంధ స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి.. డిపిఓ. నాగరాజు నాయుడు.. సీఈవో శివశంకర్

**యాడికి (తెలుగోడు), జనవరి 24 :**
స్వర్ణాంధ- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి అన్నారు. శనివారం యాడికి మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ౨ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి. డిపిఓ నాగరాజు నాయుడు. సీఈవో శివశంకర్ పాల్గొన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త తదితర వాటిపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ యాడికి ఎంపీడీవో కార్యాలయం వద్ద నుండి మెయిన్ రోడ్, వైయస్సార్ సర్కిల్, పంచాయితీ కార్యాలయం మీదుగా చెన్నకేశవ స్వామి ఆలయం వరకు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి , సీఈవో శివశంకర్. డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపీడీవో వీర రాజు. డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు సర్పంచ్ పండు అనురాధ. డిప్యూటిక్ ఎంపీటీవో శశికళ. హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ మాట్లాడారు. ప్లాస్టిక్ నివారించాలని,పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. శుభ్రతపై ప్రతి ఒక్కరు లో మార్పు అనేది రావాలని అన్నారు. సమాజంలో ఏ మార్పు తీసుకొని రావాలన్నా, పారిశుద్ధం, స్వచ్ఛత, నిర్మూలనకు అయినా అధికారులు, ప్రజల భాగస్వామ్యంగా ఉండాలి అని తెలిపారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరికీ, తమ తల్లిదండ్రులకి స్వచ్ఛత పైన అవగాహన కల్పించాలి అని తెలిపారు. తాడిపత్రిలో ప్లాస్టిక్ నివారించామని అలాగే నియోజకవర్గ మొత్తం ప్లాస్టిక్ నివారణకు ప్రజల సహాయ సహకారాలు ఇవ్వాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి తెలిపారు.

శుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఇంటి పరిసరాలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పాటించాలనే పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ని ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలని, ప్లాస్టిక్ డంప్ చేయకుండ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కొనకుండా ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ మనం తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ ఓ ఆర్ డి శశికళ ప్రతి షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లను గ్లాసులను ఇతర ప్లాస్టిక్ వస్తువులను వాడకూడదని షాప్ యజమానులకు తెలిపారు ప్లాస్టిక్ అమ్మిన యెడల వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి ఇంటింటికి పొడి, తడి చెత్త సేకరణ వేరువేరుగా సేకరించాలని తెలిపారు. గ్రామాలలో తడి, పొడి, ఎక్కడ కూడా చెత్త కుప్పలు నిల్వ ఉండకూడదని సూచించారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ కోసం వాహనాలు వస్తున్నాయని చెత్తను వేరుచేసి వారికి ఇవ్వాలని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని మన ఆరోగ్యాలు బాగుంటాయని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంతక ముందే డిపిఓ నాగరాజు నాయుడు సీఈవో శివశంకర్ ఎంపీడీవో వీర రాజు డిప్యూటీ ఎంపీటీవో శశికళ చందన రోడ్డులో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు అక్కడ ఉన్న పొడి చెత్తలు అమ్మి పంచాయతీకి ఆదాయం వచ్చేటట్టు చూడాలని అధికారులు సిబ్బందికి సూచించారు. స్వచ్ఛరథం లు ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి ప్రారంభం చేశారు దీనివల్ల పొడి చెత్త గ్రామాలలో వచ్చినప్పుడు ప్రజలు పొడి చెత్త వేసి వాటికి సరే అయిన డబ్బులతో సచ్చరతంలో ఉన్న నిత్యావసర వస్తువులు తీసుకోవచ్చని ప్రజలు వీటిని వినియోగించుకోవాలని ఈ స్వచ్ఛరథం పతి గ్రామంలో వస్తుందని వారు తెలిపారు. అనంతరం డిప్యూటిక్ ఎంపీటీవో శశికళ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ఎమ్మెల్యే జిల్లా అధికారులు మండల సాయి అధికారులు నాయకులు ప్రజలతో ప్రతిజ్ఞ ఈ విధముగా

నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈరోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి నా తోటి వారికి కూడా "సంపూర్ణ పారిశుద్ధ్యం కొరకు బహిరంగ మలమూత్ర విసర్జన నుండి విముక్తి కొరకు విధిగా గృహ, సామూహిక మరుగుదొడ్డిని వినియోగించడం, క్రమం తప్పకుండా సెప్టిక్ ట్యాంక్ ను శుభ్రపరచడం వంటి అంశాలపై" అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి. డిపిఓ నాగరాజు నాయుడు. సీఈవో శివశంకర్. ఎంపీడీవో వీర రాజు, డిప్యూటిక్ ఎంపీడీవో శశికళ, సర్పంచ్ పండు అనురాధ. డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు. హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్, వెలుగు ఏసీఎం చంద్రశేఖర్, వైద్యాధికారి పరమేష్, యాడికి ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్. ఆర? క్రిష్టప్ప. ఎంఈఓ లు కాశప్ప. రామాంజనేయులు. అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్. రంగయ్య. బాల ఆంజనేయులు. రాజశేఖర్. చంద్రశేఖర్ రెడ్డి.విశ్వనాథ్. కార్యదర్శులు వెంకట్ రాజు. మహేశ్వర్ రెడ్డి తదితరులతోపాటు సచివాల సిబ్బంది తదితర సిబ్బంది పంచాయతీ సిబ్బంది వెలుగు సిబ్బంది.ప్రజలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి. సమావేశానికి హాజరైన ప్రజలు



యాడికిలో స్వచ్ఛరథం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జెసి అస్విత్ రెడ్డి డిపిఓ నాగరాజు నాయుడు. సీఈవో శివ శంకర్ లు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై డిప్యూటీ ఎంపీడీవో శశికళ ప్రజా ప్రతినిధులకు అధికారులతో ప్రజలతో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం . చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజు రాయుడు సీఈవో శివశంకర్



శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సీఈఓ శివశంకర్. డిపిఓ నాగరాజు నాయుడు

## చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**యాడికి (తెలుగోడు), జనవరి 24 :**
యాడికి మండల కేంద్రంలో వెలసిన శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం సీఈవో శివశంకర్. డిపిఓ నాగరాజు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన



జిల్లా అధికారులు కార్యక్రమం అనంతరం పురాతన ఆలయం శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు హరి శర్మ స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆలయ చరిత్ర అధికారులకు వివరించారు ప్రసాదం పంపిణీ చేశారు. స్వామివారి దర్శనంలో ఎంపీడీవో వీర రాజు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు ఆర్ ఐ కిష్టప్ప సర్పంచ్ పండు అనురాధ. వీఆర్వో దామోదర్ నాయుడు లు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డును పరిశీలించి సచివాలయ సిబ్బందితో నీటి పన్నులు కొళాయిపన్ను తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.



ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న అధికారులు

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

### మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో 34 మంది లబ్ధిదారులకు 19.60 లక్షల చెక్కుల పంపిణీ.. టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 24 :**
అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు జిల్లా టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని తన స్వగృహంలో ఉరవకొండ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు 19.60 లక్షల రూపాయల విలువైన సీఎంఆర?ఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ఆర్థిక భరోసాను కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్య సంబంధిత, అత్యవసర అవసరాల సమయంలో ప్రభుత్వ లబ్ధిదారులకు అండగా నిలిచి వారి బాధలను కొంతైనా తగ్గించాలనే సంకల్పంతో ఈ సహాయాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలని లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అందించే దిశగా ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలాల వారీగా సీఎంఆర?ఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

**బెళుగుప్ప మండలం..**
రామసాగరం గ్రామానికి చెందిన గొల్ల బొమ్మయ్య 3,57,432 రూపాయలు, ఎర్రగుడి పాటిల్ హర్షిత 1,76,849 రూపాయలు, నరసాపురం టి. గోవిందప్ప 64,928 రూపాయలు, కాలువపల్లి జి. అభిరామ్ 67,811 రూపాయలు, నక్కలపల్లి ఉప్పర సుబ్బరాములు 32,010 రూపాయలు అందించారు.

**ఉరవకొండ టౌన్..**
ఉరవకొండ టౌన్ కు చెందిన పోతుల మల్లికార్జున రెడ్డి 44,587 రూపాయలు, చంద్రశేఖర్ 20,795 రూపాయలు, వడ్డే శివ శంకరయ్య 20 వేల రూపాయలు,వడ్డే నాగార్జున 23,795 గొర్జి సరస్వతి 20,795 రూపాయలు, ఈడిగ వేణు గౌడ్ 65,218 రూపాయలు అందించారు.

**ఉరవకొండ రూరల్..**
లత్తవరం తండా జి. పాపా బాయి 1,85,376 రూపాయలు, లత్తవరం కొర్రపాటి వేద 1,84,294 రూపాయలు, రేణిమాకులపల్లి సాకే శాంతి కు 37,384 రూపాయలు మీనుగ రవి 48,795 రూపాయలు నింబగల్ మంగళ లక్ష్మీదేవి కి 44,231 రూపాయలు,రాకెట్ల బోయ ఆదిలక్ష్మి 25 వేల రూపాయలు,వై.రాంపురం బోయ పెద్దన్న 42,595 రూపాయలు, షేక్షానుపల్లి కాలి వనదాక్షి 20 వేలు, రాకెట్ల కుంటే గౌరప్ప గారి లాలెప్ప 33,795 రూపాయలు, వ్యాసాపురం సోంపల్లి మోహన్ దాస్ 40,795 రూపాయలు అందించారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు

**కూడేరు మండలం..**
కొర్రకోడు పూజారి శివశంకర్ 42,795 రూపాయలు, కూడేరు ఈడిగ లక్ష్మి కు 17 వేలు,కదిరెప్ప గారి చిన్న నరసింహులు 40 వేలు, పి. నారాయణపురం కమ్మే సరోజ 64,619 రూపాయలు, ఎం.ఎం.హల్లి రెడ్డిపల్లి మనోహర్ 30 వేల రూపాయలు అందించారు.



ఉరవకొండ నియోజకవర్గం వివిధ మండలాలకు లబ్ధిదారులతో టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు

**వజ్రకరూరు మండలం..**
ఛాయాపురం బోయ సురేష్ 23,400రూపాయలు, బోయ అరవింద్ 21,084 రూపాయలు,ఎన్.పద్మావతి 20,795 రూపాయలు, కొత్త కడమలకుంట తట్రకల్ చిట్టెమ్మ 12 వేల రూపాయలు, వీపిపి తాండా రమావత్ ధర్మానాయక్ 42 వేల రూపాయలు అందించారు.

**విడపనకల్ మండలం..**
గడేకల్ దూదేకుల అలంబి 20,460 రూపాయలు, కొట్టాలపల్లి హరిజన గంగమ్మ 56,441 రూపాయలు, హావలిగి డొనేకల్లు చంద్రమ్మ 23,920 రూపాయలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా మండలాలు గ్రామాల నాయకులతో కలసి పయ్యావుల శ్రీనివాసులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకున్నందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



బెళుగుప్ప మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు



అదుపు తప్పి బోల్తా పడిన బొలెరో వాహనం

## బొలెరో వాహనం బోల్తా..

### ఎనిమిది మందికి తీవ్ర గాయాలు..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 24 :**
మండల పరిధిలోని కొడగార్లగుట్ట కాలనీ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి వివరాలకు వెళితే కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా దొడ్డేరి గ్రామానికి చెందిన సోమశేఖర్, అరుణ,నరసింహ మూర్తి, రవి,చేతన్ రాఖీ,నవీన్ లు పావగడ వైపు నుంచి రొళ్ళ వైపు వక్క లోడుతొ వేగంగా వస్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి.రొళ్ళ నుండి హిందూపురం వెళుతున్న తహసిల్దార్ షేక్షావలి వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్ వాహనం ద్వారా స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యాచికిత్సలు అందించాలని వైద్యాసిబ్బందికి సూచించారు.



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న తహసీల్దార్ షేక్షావలి

## పేకాట స్థావరంపై పోలీసుల భారీ దాడులు

### *9 మంది అరెస్ట్.. రూ.92,590 నగదు, 9 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..*

**నంబుల పూలకుంట (తెలుగోడు), జనవరి 24 :**
కదిరి రూరల్ సర్కిల్ పరిధిలోని ఎన్.పి.కుంట మండలంలో పేకాట జరుగుతున్న స్థావరంపై పోలీసులు భారీగా దాడులు నిర్వహించారు. ఈ ఘటనలో పేకాట ఆడుతున్న 9 మందిని పోలీసులు అరెస్ట్ చేయగా, వారి వద్ద నుంచి రూ.92,590 నగదు, 9 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో, కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ఆధ్వర్యంలో ఈ మెరుపు దాడులు చేపట్టారు. పేకాట జరుగుతోందన్న పక్కా సమాచారంతో పోలీసులు ముందస్తు ప్రణాళికతో రంగంలోకి దిగారు. తలుపుల, గాండ్లపెంట పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్సైలు సుమతి, చెన్నయ్యలు తమ సిబ్బందితో కలిసి ఎన్.పి.కుంట మండలం టీ.ఎన్.పల్లి గ్రామ శివారులో ఆకస్మిక దాడి నిర్వహించారు. పోలీసులు చుట్టుముట్టడంతో జూదగాళ్లు తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి రూ.92,590 నగదు,9 మొబైల్ ఫోన్లు,4 ద్విచక్ర వాహనాలుస్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర తెలిపారు. ప్రస్తుతం నిందితులను విచారణకు తరలించినట్లు వెల్లడించారు. పేకాట, మట్కా, అక్రమ మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని స్పష్టం చేశారు.




అరెస్టు అయిన పేకాట రాయుళ్లు

## ప్రజల మానసిక ప్రశాంతతకే పార్కుల అభివృద్ధి

**విజయవాడ, జనవరి 24 :**
ప్రజలందరూ ఆరోగ్యంగాం ఉండాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పార్క్ లలో ఓపెన్ జిమ్స్ ను ఏర్పాటు చేసిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమటలో ఎలక్ట్రిసిటీ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును ప్రారంభించారు.

# నేత్రపర్వంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 24 :**
రత్నగిరి గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి బ్రహ్మరథోత్సవాన్ని భక్తులు నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు ప్రతి ఏడాది మాఘ మాసంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శనివారం వేకువజామున నుంచి వేద పండితులు శ్రీ వల్లి దేవసేన సమేతంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి జలాభిషేకం అంకురార్పణ కుంకుమార్చన స్వామి వారికి వెండి బంగారు ఆభరణాలతో పాటు వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళహారతి గావించారు అనంతరం ఉదయాన్నే ఆలయం ముందు బాగాన రథాన్ని నిలబెట్టి ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితులు రథం ముందు శాంతిహోమం, దీక్షహోమం బలిప్రధానం తదితర పూజలు చేశారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలతో ఆలయం నుంచి రథం వద్దకు తీసుకెళ్లారు. విగ్రహమూర్తులను రథంలో కూర్చోబెట్టి వందలాది మంది భక్తుల నడుమ బ్రహ్మ రథాన్ని దేవాలయం ప్రాంగణం నుంచి సమీపాన కోటవీధి వరకు రథాన్ని లాగారు. ఈ



ప్రత్యేక అలంకరణలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

సందర్భంగా భక్తులు తమ కోరికలు నెరవేర్చుకోవడం కోసం రథంపై పూలు పండ్లు విసిరి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది బ్రహ్మ రథోత్సవాన్ని తిలకించడానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రథాన్ని లాగుతున్న భక్తులు. రథంపై కొలువుదీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవమూర్తి

# ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ద్వారా విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ.. తెలుగు యువత మండల అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్..

**తనకల్లు (తెలుగోడు), జనవరి 24 :**
తనకల్లు మండల పరిధిలోని సీజీ ప్రాజెక్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గైడులు, మెటీరియల్స్‌ను తెలుగు యువత మండల అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ముఖ్యంగా బాల బాలికలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు



కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థినిలకు గైడులు, మెటీరియల్ అందించిన దృశ్యం

ఉన్నత చదువులు చదువుకొని ఎదగాలని, విద్యతోనే అన్ని సాధ్యమని బాలికలు బాలురతో సమానంగా రాణించాలని సమాజంలో మహిళల ప్రాధాన్యతను ప్రపంచానికి చాటాలని, ఆయన పేర్కొన్నారు. పేదరికాన్ని జయించాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని ప్రభుత్వం విద్య కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు చేపడుతుందని పేద విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు.అదేవిధంగా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులకు పదవ తరగతి మెటీరియల్ బుక్కు లను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, కుమార్, రాజశేఖర్ నాయక్, షాకీర్,శీనప్ప, తెదేపా నాయకులు. వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్, వెంకట మల్లు నాయుడు, మహబూబ్ బాషా నాగభూషణ్ నాయక్ శ్రీరాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

### డి.ఎస్.పి ఇందిర..

**ధర్మవరం (తెలుగోడు), జనవరి 24 :**
జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం టౌన్ పద్మావతి డిగ్రీ కాలేజ్‌లో శనివారం చట్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఇందిరా ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, ధర్మవరం శక్తి టీమ్-1 కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో అమలులో ఉన్న ముఖ్యమైన చట్టాలు, వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. ముఖ్యంగా పిల్లలు, యువతను రక్షించేందుకు రూపొందించిన పోక్సో చట్టం అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా స్లైడ్ల సహాయంతో స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసులో ఎదురయ్యే సమస్యలు, లైంగిక వేధింపులపై చట్టపరమైన రక్షణ, ఫిర్యాదు చేసే విధానం గురించి వివరించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ వినియోగ విధానం, ఆ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా సహాయం పొందవచ్చో ప్రత్యక్షంగా వివరించారు. పోలీస్ అత్యవసర సేవల కోసం ఉపయోగించే 100, 112 నంబర్లు, మహిళల సహాయార్థం ఏర్పాటు చేసిన 181, 1098 హెల్ప్‌లైన్ నంబర్లు, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్




చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డి.ఎస్.పి ఇందిర

ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు.
అదేవిధంగా బాల్య వివాహాల నివారణ చట్టం, మహిళలు పిల్లలపై జరిగే నేరాల స్వరూపం, వాటిని అరికట్టేందుకు చట్టాలు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. మంచి స్పర్శ-చెడు స్పర్శ అంశాలపై కూడా స్పష్టతనిచ్చి, అనుమానాస్పద పరిస్థితుల్లో మౌనం పాటించకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యం పెంచడంతో పాటు, చట్టాలపై సరైన అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సమాజంలో భద్రత, న్యాయంపై అవగాహన పెరగాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నేతలు

## రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను బడ్జెట్లో 50వేల కోట్లు కేటాయించాలి

### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక..

**కడప (తెలుగోడు), జనవరి 24 :**
రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదిక పైన పూర్తి చేయడానికి రేపు ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్లో 50వేల కోట్లు కేటాయించాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక డిమాండ్ చేసింది. విభజన హామీలను వెంటనే అమలు పరచాలని,రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించాలని, అత్యంత వెనుకబడిన రాయలసీమప్రాంతానికి వరప్రసాది అయినా ఆర్డిటికీ ఎఫ్సీఆర్ రెన్యువల్ చేయాలని,హంద్రీ-నీవా పనులలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని,రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ కడప బీసీ భవన్‌లో జరిగిన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ప్రాంతీయ సదస్సులో వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఈ ప్రాంతాలకు జరుగుతున్న అన్యాయంపై గ్రామ గ్రామాన ప్రచార నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కలెక్టర్,లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫౌండర్, ప్రెసిడెంట్ విజయకుమార్,కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి తులసి రెడ్డి, సామాజిక ఉద్యమకారుడు రామచంద్రయ్య, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు కేవీ రమణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆకుతోటపల్లి నారాయణరెడ్డి,రాయలసీమ మరియు ప్రకాశం నెల్లూరు జిల్లాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 24 :**
అనంతపురంలోని ప్రముఖ విద్యాసంస్థ పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం 'ఆలుమ్నా 2కె26' అత్యంత వైభవంగా జరిగింది. వివిధ సంవత్సరాల్లో ఇక్కడ చదువుకుని, ప్రస్తుతం దేశ విదేశాల్లో ఉన్నత హోదాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒక్కచోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి, మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డీన్ డా. సంతోష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ: "కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులే నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు. మీరు సాధించే విజయాలే ఈ సంస్థకు గర్వకారణం. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ, మీరు చదివిన సంస్థ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలి. మీ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులకు పంచుతూ వారికి మార్గదర్శకులుగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.
కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి విద్యార్థులకు సందేశమిస్తూ: "నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కేవలం డిగ్రీలు ఉంటే సరిపోదు, నిరంతర అభ్యాసం, క్రమశిక్షణ అత్యంత అవసరం.పీవీకేకే సంస్థ ఎప్పుడూ నాణ్యమైన విద్యకు, నైతిక విలువలకు పెద్దపీట వేస్తుంది. ఇక్కడి నుండి వెళ్ళిన విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ఎదగడం చూడటం మాకు ఎంతో సంతోషాన్నిస్తుంది. జీవితంలో ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా మూలాలను మర్చిపోకూడదు" అని సూచించారు




# వెంకటాపురంలో పరిటాల రవికి ఘన నివాళి

### ఘాట్ వద్ద నివాళులర్పించిన పరిటాల సునీత, శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు

**రామగిరి (తెలుగోడు), జనవరి 24 :**
పీడిత ప్రజల పక్షాన నిలబడి.. పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించి రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న పరిటాల రవికి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. రామగిరి మండలం వెంకటాపురంలో మాజీ మంత్రి టిడిపి నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య సాగింది. ముందుగా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సునీత శ్రీరామ్ పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె





రఘునాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆలం నరసానాయుడు, రామలింగా రెడ్డి, గడ్డం సుబ్రహ్మణ్యం, బాంబే డయింగ్ నాగన్న ఇతర ముఖ్య నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జ్ శ్రీరామ్ మాట్లాడుతూ రవీంద్ర గారు చనిపోయి 21సంవత్సరాలు గడుస్తున్నా.. అభిమానుల గుండెల్లో నేటికీ ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అభిమానులు ఎక్కడ ఉన్నా ఈరోజు నివాళులర్పించడం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ఒకప్పుడు పీడిత ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాల గురించి మాకు తెలియని ఎన్నో విషయాలు ఆయన సహచరులు, ఆరోజు ప్రత్యక్షంగా చూసినవారు నేటికీ చెబుతుంటారన్నారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి... ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలన్నది ఆయన చిరకాల స్వప్నమని.. అయితే ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో వీలు కాలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల రవీంద్ర కాలువ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రారంభించినా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు.

# ఘనంగా త్రిపుల్ ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 24వ వార్షికోత్సవం

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 24 :**
పుట్టపర్తి పట్టణంలో త్రిపుల్ ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వినియోగదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా సీనియర్ ఉపాధ్యాయుడు జి. శివయ్య హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడమే సవాలుగా మారిన ఈ రోజుల్లో త్రిబుల్ ఎస్ స్కూల్ నిరంతరంగా విద్యా ప్రమాణాలు నిలబెట్టుకుంటూ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతలను పెంపొందించే విధంగా పాఠ్య ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని తెలిపారు.
ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ పెద్దరాసు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా భావిస్తూ పాఠశాల స్థాపన నుంచి ఇప్పటి వరకు ముందుకు సాగుతున్నామని చెప్పారు. మధ్యతరగతి, పేద కుటుంబాల పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందించడమే లక్ష్యంగా పని



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు




త్రిపుల్ ఎక్స్ స్కూల్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న వక్తలు..

చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఆలోచనా శక్తి, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు అలవర్చుకునేలా బోధన సాగుతున్నట్లు వివరించారు. ఆధునిక బోధనా పద్ధతులు, అనుభవాత్మక విద్య ద్వారా విద్యార్థులను భవిష్యత్ పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గత 24 సంవత్సరాల ప్రయాణంలో అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్య, వివిధ వృత్తి రంగాల్లో స్థిరపడటం పాఠశాల సాధించిన విజయమని చెప్పారు. ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి కలిసి ఈ స్థాయికి స్కూల్ చేరుకుందని వెల్లడించారు. భవిష్యత్తులో మౌలిక సదుపాయాల విస్తరణ, నైపుణ్యాధారిత విద్యపై మరింత దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పెద్దరాసు లక్ష్మీదేవి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని చెప్పారు. చదువుతో పాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకాలు, గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన అతిధులకు దుస్సాలువలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.




## దురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది. అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ చిత్రాల జాబితాలో రెండో స్థానం, అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమా లిస్ట్‌లో నాలుగులో స్థానంలో నిలిచింది. తొలిరోజు కలెక్షన్ల హవాని బట్టి ఈ 'ధురంధర్' రికార్డును 'బోర్డర్ 2' అధిగమించే అవకాశాలున్నాయని సినీ వర్గాల టాక్.

## బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో 111వ సినిమా



**మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్**

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు.

ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు..

## ఎప్రిల్ 10న స్వయంభు విడుదల

యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.





## నెట్‌ఫ్లిక్స్‌లో 29న ఛాంపియన్ విడుదల

తెలంగాణ రాజకార్లను ఎదురొడ్డిన బైరాన్‌పల్లి గ్రామ కథ ఆధారంగా రోషన్ హీరోగా తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'ఛాంపియన్' గత డిసెంబరులో బాక్సాఫీసు ముందుకొచ్చి మంచి టాక్ తెచ్చుకుంది. ఇందులోని గిరగిరతో పాటు పాటలు హిట్ అయ్యాయి. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'నెట్‌ఫ్లిక్స్' లో ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అనస్వర రాజన్, అవంతిక, రచ్చరవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులోని 'గిర గిర గింగిరాగిరే' పాట విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లి లాంటి కొన్ని ఊళ్లు మాత్రం వీరోచితంగా పోరాడుతూ అందరిలో స్వాతంత్ర్య కాంక్ష రగిలించే ప్రయత్నం చేస్తుంటాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు అక్రమ మార్గం ఎంచుకుంటాడు. కానీ, దారితప్పి బైరాన్‌పల్లికి వెళతాడు? దానికి కారణమేంటి? ఆ ఊరి వాళ్లతో కలిసి రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు? బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగతా కథ.

## హీరోలుగా ఎంట్రీ ఇస్తున్న డిఎస్పీ, లోకేశ్ కనగరాజ్

తెర వెనక సత్తా చాటిన ఎందరో సాంకేతిక నిపుణులు, డైరెక్టర్లు తెర పైనా సందడి చేశారు. నటులుగానూ తమదైన ముద్ర వేశారు. ఇదే దారిలో ఇప్పుడు మరికొందరు హీరోలుగా పరిచయం కానున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ ఎల్లమ్మ' మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. డప్పు కళాకారుడిగా ఆయన నటిస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న చిత్రమిది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం కూడా డీఎస్పీనే అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్- యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకులతోపాటు సినీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిన మలయాళ దర్శకుడు అభిషన్ జీవింత్ ఈ మూవీలో ఓ పాత్ర పోషించిన ఆయన.. 'విత్ లవ్' తో హీరోగా మారారు. ఈ రొమాంటిక్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్. మదన్ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 6న తెలుగులోనూ విడుదల కానుంది. కొరియోగ్రాఫర్ యశ్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాని 'దిల్ రాజు ప్రొడక్షన్స్' సంస్థ గతంలో ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోనూ విడుదల చేసింది. కానీ, తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఈ విభిన్న ప్రేమకథా చిత్రానికి శశికుమార్ దర్శకుడు. ÷ట్ మాస్టర్ పీటర్ హెయిన్ మూవీ కూడా అంతే. అనౌన్స్ చేసి చాలాకాలమైనా మరో అప్‌డేట్ లేదు. ఈ చిత్రానికి మా వెట్రి దర్శకుడు. టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.